ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

పరామర్శ పేరుతో..
మరో రెండు ప్రాణాలను బలి తీసుకున్నాడు



: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-06-2025 గురువారం

## పన్ను వసూళ్లపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు ..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆదాయ వనరులపై దృష్టిసారించారు. పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన, వ్యవస్థలో లొసుగులు వాడుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కానీ, నిబంధనలకు కట్టుబడి పన్నులు చెల్లించే వ్యాపారులకు వేధింపులు తగదని సూచించారు.పన్ను చెల్లింపుదారులపై భయంగా కాకుండా, అవగాహనతో ముందుకు రావాలన్నదే చంద్రబాబు ఉద్దేశం. 2017 తర్వాతి పన్ను డేటాను విశ్లేషించి, ఎక్కడ తగ్గుదల ఉందో గుర్తించాలని ఆదేశించారు. పన్ను ఎగవేతలపై ప్రోత్సాహకాలకు పునర్విమర్శ జరుగుతుందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదాయ లక్ష్యాలపై సీఎం దృష్టి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆదాయం పెరిగితే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మరింత ఊపునిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల వసూళ్లపై జిల్లాల జాయింట్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు, కర్నూలు, కాకినాడ, నెల్లూరు వాణిజ్య పన్నుల అధికారులను సీఎం అభినందించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో పడిందని పేర్కొన్నారు. విశాఖ, విజయవాడలపై ఆదాయ ఆశలు పెట్టుకున్నట్లు తెలిపారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వసూళ్లు స్పష్టంగా పెరిగాయి. ఏప్రిల్‌లో రూ.906 కోట్లు, మేలో రూ.916 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. గడిచిన ఏడాది ఇదే సమయంలో రూ.663 కోట్లు, రూ.583 కోట్లు మాత్రమే వచ్చాయి. జీఎస్టీ ఆదాయం 5.71 శాతం పెరిగింది. మద్యం, గనుల శాఖల పట్ల దృష్టి నూతన మద్యం విధానం వల్ల రూ.2,432 కోట్లు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. గనుల శాఖలో ఉపగ్రహ సమాచారం ఆధారంగా డేటా సేకరణకు సీఎం ఆదేశించారు. ఆదాయవృద్ధిలో ప్రతిభ కనబరిచే సమాచారం ఆధారంగా డేటా సేకరణకు సీఎం ఆదేశించారు. ఆదాయవృద్ధిలో ప్రతిభ కనబరిచఅధికారులకే కీలక పదవులు ఇచ్చేలా సీఎం సూచించారు. ప్రజలకు సులభంగా ఉండే సేవలే ప్రభుత్వ నైతిక బలం అని వ్యాఖ్యానించారు. రెవెన్యూకు కొత్త మార్గాలు అన్వేషించాలన్నదే చంద్రబాబు దిశానిర్దేశం.

## జగన్ పల్నాడు పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేసిన పల్నాడు ఎస్పీ



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తాజాగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల గ్రామాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సమయంలో వైసీపీ కార్యకర్తలు భారీగా చేరడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జగన్‌కి స్వాగతంగా వందలాదిమంది బైక్ ర్యాలీ నిర్వహించగా, పలుచోట్ల అభ్యంతరకర పోస్టర్లు కూడా కనిపించాయి. జగన్ పర్యటనపై పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్పందిస్తూ, అనుమతులు కొన్ని నిబంధనలతో మాత్రమే మంజూరయ్యాయని చెప్పారు. అయితే ఆ పరిమితులను పూర్తిగా ఉల్లంఘించినట్లు ఆయన వెల్లడించారు. ర్యాలీలు, పెద్దఎత్తున ప్రజల గుమికూడే పరిస్థితులు ట్రాఫిక్‌ను తీవ్రంగా ప్రభావితం చేశాయని, ప్రజాప్రతినిధులే కొన్ని సందర్భాల్లో పోలీసు ఉత్తర్వులను తృణప్రాయంగా భావించారని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యంతరకర వ్యాఖ్యలు, పోస్టర్లపై చట్టపరమైన చర్యలు? ఈ పర్యటనలో వైసీపీ శ్రేణులు పలుచోట్ల అధికారులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. అలాగే, కొందరు నేతలు చేసిన ప్రసంగాలు, పోస్టర్లలో ఉన్న సందేశాలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని సమాచారం. దీంతో, పోలీసు శాఖ న్యాయపరమైన అభిప్రాయం తీసుకుంటోంది. అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. వారం రోజుల్లో కేసుల నమోదుకు అవకాశం? జగన్ పర్యటనపై పోలీసు విభాగం అందిన వీడియోలు, ఫొటోలు ఆధారంగా పూర్తి నివేదిక తయారుచేస్తోంది. ఈ నివేదికను పరిశీలించిన తర్వాత వారం రోజుల్లో సంబంధిత వైసీపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని సమాచారం. జగన్ పర్యటనపై ఈ పరిణామాలు వైసీపీ శ్రేణుల్లో గందరగోళాన్ని రేపుతున్నాయి.

# పరామర్శ పేరుతో..
## మరో రెండు ప్రాణాలను బలి తీసుకున్నాడు



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పరామర్శ యాత్రపై అధికార పక్షంలోని ముఖ్య నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మీడియాతో మాటాడుతూ, జగన్ పరామర్శ పేరుతో మరో రెండు ప్రాణాలను బలికొల్పారని ధ్వజమెత్తారు. శవ రాజకీయాల పిచ్చితో జగన్ ప్రాణాలు హరిస్తున్నాడు" అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు పోలీసులపై దౌర్జన్యంగా ప్రవర్తించడాన్ని ఎద్దేవా చేస్తూ, ప్రజలలో భయం సృష్టించే విధంగా వైసీపీ నేతలు వ్యవ హరి స్తున్నారని ఆరోపించారు. కులాల రాజకీయాలు - జగన్మోహన్ రెడ్డి వ్యూహం? జగన్ పరామర్శ యాత్రల ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకోవడంపై కాకుండా, దౌర్జన్యాలకు పాల్పడటమే లక్ష్య మైందని జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. కుల రాజకీయాలను ప్రోత్స హించేలా జగన్ వ్యవ హరి స్తున్నారని విమర్శించారు. జగన్ కమ్మ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలైన కమ్మ సామాజిక వర్గా నికి చెందినవారు కూడా జగన్ చెప్పినట్లే అని యంత్రిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక అసమర సతలకు కారకులవుతున్నారని ఆయన అన్నారు. అమరావతిపై జగన్ వైఖరిపై విరుచుకుపాటు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, గతంలో నిమ్మగడ్డ రమేష్, ఏబీ వెంకటేశ్వరరావుపై జగన్ ప్రభుత్వం చేసిన వేధింపులను గుర్తు చేశారు. అమరావతిని కమ్మరావతి అంటూ సాక్షి మీడియాలో దుష్ప్ర చారం చేశారని, ఇప్పుడు మాత్రం జగన్ తమపై ప్రేమ చూపిస్తున్నట్లు నటిం చడం అతిరేకమన్నారు. కుల రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయ త్నం జగన్‌కు ఉపయోగపడదని, రాష్ట్ర ప్రజలు ఆ కబుర్లు ఇక వినబోరని స్పష్టం చేశారు.

## కేంద్ర క్రీడల మంత్రి మండవీయతో లోకేశ్
### భేటీ.. క్రీడల అభివృద్ధిపై చర్చ



**ఆంధ్రప్రదేశ్‌లో** స్పోర్ట్స్ రంగాన్ని ప్రోత్సహిస్తూ అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని భావిస్తున్న ప్రభుత్వం, దీనికి అవసరమైన సహకారాన్ని కేంద్రం నుంచి పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మాన్సుఖ్ మాండవీయను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ప్రత్యేకంగా స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. >> 2

## ఇకపై టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత వైఫై?

ప్రయాణికుల సౌకర్యాలే లక్ష్యంగా టీజీఎస్ఆర్టీసీ అధికారులు మరింత సమర్థవంతంగా సేవలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. జీరో టికెట్ ద్వారా వారు ఏ ప్రదేశం నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. దీంతో మహిళలు భారీగా గిబిళిగిది బస్సులను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి నడుపుతున్న ఆర్టీసీ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు ప్రయాణంలో మరింత సౌకర్యంగా ఉండేందుకు బస్సుల్లో వైఫై సదుపాయం కల్పించాలని నిర్ణ యించింది. ఈ మేరకు ఢిల్లీకి చెందిన ఒక ప్రైవేట్ సంస్థ నుంచి ప్రతిపాదనలు అందాయి. మంగళవారం (జూన్ 17) సచివాలయంలో రవా ణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ, రోడ్డు రవాణా అథారిటీ పై సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులు ముందుగానే ఈ సందర్భంగా సదరు ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు మంత్రికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బస్సులు, బస్టాండ్లు, రవాణాశాఖ కార్యాలయాల్లో వైఫై సదుపాయాన్ని అందిస్తామని చెప్పారు. ఈ ప్రతిపాదనలో ఇంటర్నెట్ యాక్సెస్‌తో కూడిన వైఫై కాకుండా, అప్‌లోడ్ చేసిన కంటెంట్‌ను వైఫై ద్వారా మొబైల్‌లలో చూసే అవకాశం కల్పించడం ప్రధానాంశం. అంటే ప్రయాణికులు ముందుగానే ఎంపిక చేసిన సినిమాలు, పాటల జాబితాను వీక్షించగలరు.



## వామ్మో..
### నర్సరీకి రూ.50వేల ఫీజు..

హైదరాబాద్ లో ప్రైవేట్ పాఠశాలలు ఆకాశాన్ని తాకే ఫీజుల తో తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. ఇటీవల సోషల్ మీడియాలో ఓ తండ్రి చేసిన పోస్టు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తన బిడ్డను నర్సరీ క్లాస్‌లో చేర్పించేందుకు వెళ్లగా, స్కూల్ యాజమాన్యం ఏకంగా రూ.50వేలకుపైగా ఫీజు చెప్పిందని పేర్కొన్నారు. చిన్నారుల కోసం బుక్స్, యూనిఫాంలు, యాక్టివిటీల పేరుతో వేర్వేరు అంశాలపై పెద్ద మొత్తాన్ని వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై బుక్ బరువు నర్సరీ విద్యార్థులకు కూడా రూ.4,200 విలువ చేసే పుస్తకాలు అవసరమా అని తండ్రి ప్రశ్నించారు. ఆ వయస్సులో పిల్లలు ఆల్ఫాబెట్లు నేర్చుకునే స్థాయిలో ఉంటారు. ఇంత భారీ ఖర్చు ఎందుకో తల్లిదండ్రులకు అంతు బట్టడంలేదని వ్యాఖ్యానించారు. పుస్తకాలు, స్టేషనరీలు స్కూల్‌లోనే కొనాల్సిందేనని, బయట కొనడం అనుమతించరని కొన్ని పాఠశాలలు డిక్టేట్ చేస్తున్నాయని పలువురు తెలిపారు. అధికారుల జోక్యం అవసరం ఈ అంశంపై నెటిజన్లు విస్తృతంగా స్పందిస్తున్నారు. ఇది ఎడ్యుకేషన్ లేకుండా ఒక కమర్షియల్ మిషన్‌గా మారింది" అని పలువురు కామెంట్లు చేస్తున్నారు. చదువుకు గౌరవం తగ్గి వ్యాపారంగా మారిన పాఠశాలలపై ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఫీజుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలు ప్రభావవంతంగా పని చేయాలన్న ఆశతో తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు.





## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమంపై వాకథాన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, మానసిక శాంతికి ప్రాధాన్యత ఇస్తూ యోగాంధ్ర పేరుతో యోగా పై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో విశేషంగా వాకథాన్ ను నిర్వహించారు. వాకథాన్‌కు విశేష స్పందన ఈరోజు ఉదయం విశాఖపట్నంలోని బీచ్ రోడ్డులో జరిగిన వాకథాన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ వాకథాన్‌ను చేపట్టారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) కన్వెన్షన్ హాల్ నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వరకు ఈ వాకథాన్ కొనసాగింది. యోగాసన ప్రదర్శనలో మంత్రులు, అధికారులు వాకథాన్ అనంతరం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద ప్రత్యేకంగా నిర్వహించిన యోగా ప్రదర్శన కార్యక్రమంలో మంత్రులు, అధికారులు ప్రజలతో కలిసి యోగాసనాలు చేశారు. రాష్ట్ర మంత్రులు డీవీబీ స్వామి, సత్యకుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారితో పాటు యోగా దినోత్సవ నోడల్ అధికారి కృష్ణబాబు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. యోగాంధ్ర ద్వారా యోగా పై అవగాహన యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో యోగా పై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన వినూత్న ప్రచార యజ్ఞంగా మారింది. వాకథాన్ ముగిసిన అనంతరం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇక్కడ మంత్రులు, అధికారులు ప్రజలతో కలిసి వివిధ యోగాసనాలను వేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం యోగాంధ్ర లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేసిందని నిర్వాహకులు భావిస్తున్నారు.

## శిల్పా లే ఔట్ ఫేజ్ 2 ఫ్లైఓవర్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి




గచ్చిబౌలి జంక్షన్ హైదరాబాద్ వాసులకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం కలిగించే ఒక శుభవార్త. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. శిల్పా లే ఔట్ ఫేజ్ 2 ఫ్లైఓవర్ ను ఈ నెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్‌కు దివంగత కాంగ్రెస్ నేత పి. జనార్దన్ రెడ్డి పేరు పెట్టాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. కొండాపూర్ నుండి గచ్చిబౌలి వరకు నిర్మించిన ఫ్లైఓవర్ 1.2 కిలోమీటర్ల పొడవుతో, ఆరు లైన్లతో విస్తరించి ఉంది. దీని నిర్మాణానికి సుమారు రూ. 178 కోట్లు ఖర్చయింది. ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద నిర్మించిన మూడో ఫ్లైఓవర్. ఇప్పటికే ఇక్కడ గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, శిల్పా లే ఔట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉన్నాయి. ట్రాఫిక్ కష్టాలు ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఔటర్ రింగ్ రోడ్ నుండి కొండాపూర్, హఫీజ్‌పేట్ వైపు వెళ్లే వాహనదారులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి. గచ్చిబౌలి జంక్షన్ వద్ద ఏర్పడే రద్దీ, తగ్గి ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ పెయింటింగ్, లైటింగ్ పనులు దాదాపు పూర్తయ్యాయి, సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రయాణికులకు సౌలభ్యంగా ప్రారంభోత్సవానికి ముందే ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడం హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు. ఇది స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్మించబడింది. ఈ ఫ్లైఓవర్ ఐటీ ఉద్యోగులకు, ఇతర ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. కాగా, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక కీలక చర్యలు చేపడుతోంది. పెరుగుతున్న వాహనాల సంఖ్య, నగరం విస్తరణ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య ఒక సవాలుగా మారింది.

## ఓటర్ ఐడీ కార్డుల జారీపై కేంద్ర ఎన్నికల సంఘం కొత్త రూల్స్




కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్లకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు కీలక సంస్కరణలు చేపట్టింది. ఇప్పటి వరకు ఓటర్ ఐడీ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసిన తర్వాత కనీసం ఒక నెల నుంచి రెండు నెలల వరకు వేచి చూడాల్సి వచ్చేది. అయితే ఈ ఆలస్యం ఓటర్లను అసంతృప్తికి గురిచేసేది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ ఐడీ ప్రధాన పత్రం కావడంతో, ఈ పత్రాన్ని త్వరితగతిన ప్రజలకు అందించేందుకు తాజా నిర్ణయం తీసుకుంది. >> 2

## దివ్యదర్శనం టోకెన్ కష్టాలు తీరేదెన్నడు?



తిరుమల: ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ కాలి నడకన శ్రీవారి మెట్టుమార్గంలో తిరుమలకు చేరుకునే భక్తుల సౌలభ్యం కోసం జారీచేస్తున్న దివ్యదర్శనం టోకెన్లు శ్రీనివాస మంగాపురం లో కౌంటర్ల ఏర్పాటు మరింత సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ ఆలయం ప్రాంగణంలో విశాలమైన స్థలం కూడా ఉంది. ఇప్పటికే ఇక్కడ టోకెన్ జారీ కౌంటర్లు ఏర్పాటుచేసేందుకు తిరు మల తిరుపతి దేవస్థానం ఇఒ శ్యామలరావు పురావస్తుశాఖకు లేఖరాశారు. ఈ లేఖ చేరినా అనుమతులు రావడానికి మరికొంత ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ మార్గంలో రోజుకు 4వేలనుండి 5వేల దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తున్నారు. గతంలో శ్రీవారిమెట్టు మార్గంలోనే మొదట్లో టోకెన్లు అందుకున్న భక్తులు 1,200మెట్ల వద్ద స్కానింగ్ చేసుకుని, ముద్ర (స్టాంప్) వేసుకుని కొండకు చేరుకోవాల్సి ఉంది. టోకెన్లుజారీని తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్ వద్ద ఏర్పాటు అయితే గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులను ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు మాయమాటలతో నమ్మించి అధికఛార్జీలతోబాటు ఉచిత టోకెన్లు కు డబ్బులు వసూలుచేసేవారని ఫిర్యాదులు రావడంతో మెట్లమార్గంలో కౌంటర్లు మూసివేశారు. తాత్కాలికంగా ఈ టోకెన్లుజారీని తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేశారు. అక్కడ నాలుగు కౌంటర్లలో రోజువారీగా మూడువేల నుండి ఐదువేల దివ్యదర్శనం టోకెన్లు జారీ అవుతున్నాయి. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు శ్రీవారిమెట్టువరకు ఉచితంగా ప్రయాణించేలా బస్సులు ఏర్పాటుచేశారు. >> 2

# కేంద్ర క్రీడల మంత్రి మండవీయతో లోకేశ భేటీ.. క్రీడల అభివృద్ధిపై చర్చ

>> ఆటగాళ్లకు ప్రపంచ స్థాయి శిక్షణ, ఆధునిక మౌలిక వసతులు, అవసరమైన మద్దతును అందించడమే ఈ స్పోర్ట్స్ సిటీ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూతను అందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీ లోఅథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో హాకీ, షూటింగ్ లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 341.57 కోట్లతో ఏపీ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపండి. తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్‌ను తిరుపతిలో నెలకొల్పండి. మాండవీయ స్పందిస్తూ 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటు చేయండి. దేశవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్స హించేందుకు రైల్వే స్పోర్ట్స్ కన్సెషన్ పాస్ లను మంజూరు చేయండి. ఏపీలో ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ ఏపీని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్స్ సేవలను మరింత విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు మంత్రి లోకేశ్ అందజేశారు.



# దివ్యదర్శనం టోకెన్ కష్టాలు తీరేదెన్నడు?

>> అయినా చాలామంది భక్తులు శ్రీనివాస మంగా పురం నుండి తిరుపతి అలిపిరి వరకు వచ్చి నిరీక్షించి టోకెన్లు అందుకునేందుకు అసహనం, అస ంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీని వాసమంగాపురం ఆలయం వద్ద కౌంటర్లు ఏర్పా టుచేసి దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తే బావుం టుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడకు కర్నాటకరాష్ట్రం బెంగుళూరు, మైసూరు, తమిళనాడు వేలూరు,తిరు వణ్ణామలై, కుప్పం, చి త్తూరు. అనంతపురం, మదనపల్లి వైపునుండి వచ్చే యాత్రికులు శ్రీవారిమెట్టు మార్గంలోనే కాలినడకన తిరుమలకు వస్తుంటారు. ఇలా రోజువారీగా 10వేల మంది వరకు యాత్రికులు ఈ ప్రాంతాల నుండి చం ద్రగిరి శ్రీనివాస మంగాపురం మీదుగా శ్రీవారి మెట్టు మార్గంలో తిరుమలకు చేరుకు నేందుకు చూస్తుం టారు. ఇప్పుడు ఇంతమంది యాత్రికులు అలిపిరికి చేరుకుని టోకెన్లు అందుకోవడం పై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రత్యేక శిబిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటు ఈ టోకెన్లుజారీ కౌంట ర్లను త్వరగా శ్రీనివాసమంగాపురం ఆలయంలో ఏర్పాటుచేస్తే బావుంటుందని చెబుతున్నారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ స్వామివారికి రోజు వారీగా జరిగే సేవలు, పూజలకు సంబంధించి దర్శన టిక్కెట్లు జారీ కౌంటర్లు ఆలయంలో నిర్వ హిస్తున్నారు. ఇక్కడ ప్రత్యేక శిబిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేసిన టిటిడి భక్తులకు ఆయా సమయాల్లో సకాలంలో టిక్కెట్లు ఇస్తుంటారు. ఇక ఇప్పుడు కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీకి ప్రత్యేకంగా క్యూలైన్లతోబాటు ఆలయం ప్రాం గణంలోనే కౌంటర్లు ఏర్పాటు దిశగా చూస్తున్నారు. ఈ పనులు టిటిడి ఇప్పటికే చేపట్టినా పురా వస్తుశాఖ నుండి అనుమతులు కోసం విజప్తి చేసింది. టోకెన్లు కౌంటర్లను వీలైనంత త్వరలోనే శ్రీ నివాసమంగాపురం ఆలయానికి తరలించే అవకా శాలు ఉన్నాయి. పురావస్తుశాఖ అనుమతులు వస్తే వెంటనే టోకెన్లు జారీని టిటిడి ప్రారంభిం చేందుకు సన్నాహాలు చేసింది. దీనివల్ల భక్తులు దోపిడీకి గురికావడం ఉండదు. దళారీలను నమ్మాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం దళారీలను నమ్మాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం అలిపిరి భూదేవి కాం ప్లెక్స్ లో జారీ అవుతున్న దివ్యదర్శనం టోకెన్లు కౌంటర్లను శ్రీనివాస మంగాపురం మార్పుచేసే వరకు అలిపిరిలోనే భక్తులు టోకెన్లు పొందాలని టిటిడి విజప్తి చేసింది.

# ఓటర్ ఐడీ కార్డుల జారీపై కేంద్ర ఎన్నికల సంఘం కొత్త రూల్స్

>> ఓటర్లకు 15 రోజుల్లో కార్డు: కొత్త ఓటర్ల నమోదుకు గానీ, ఇప్పటికే ఉన్న ఓటర్ కార్డులో వివరాలను సరిచేసు కునేందుకు గానీ దరఖాస్తు చేసి నవారికి కేవలం 15 రోజుల వ్యవధిలోనే ఓటర్ ఐడీ కార్డు అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొత్త కార్డు లేదా మార్పులు చేర్పులు చేసిన కార్డు పొందడానికి నెల రోజులకు పైగా సమ యం పడుతుండగా, ఈ నూతన విధానంతో ఆ జాప్యం తగ్గనుంది. రియల్ టైమ్ ట్రాకింగ్, ఎస్ ఎంఎస్ అప్డేట్స్: ఈ కొత్త విధానం ప్రకారం ఓటర్ ఐడీ తయారీ నుండి డెలివరీ వరకు రకు ప్రతి దశను రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా పర్య వేక్షిం చనున్నారు. కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న వారికి, అలాగే తమ ఓటర్ కార్డులోని వివరాలలో మార్పులు కోరిన వారికి ఇది వరి స్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కార్డు తయారీ నుంచి ఓటరు చేతికి అందే వరకు ప్రతి దశను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) స్థాయి నుంచి పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేసేంత వరకు రియల్‌టైమ్ ట్రాకింగ్ చేయనున్నట్లు పోల్ అథారిటీ తెలిపింది. అంతేకాకుండా, కార్డు ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా ఓటర్లకు తెలియజేయనున్నారు. త్వరలో జరిగే ఎన్నికల నేపథ్యం: ఈ నిర్ణయం వెనుక మరో ముఖ్యమైన కారణం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అలాగే, వచ్చే ఏడాది తమిళనాడుతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికల సంఘం ఈ దిశగా కసరత్తు చేపట్టింది. ఇదే సమయంలో యువ ఓటర్ల సంఖ్య కూడా పెరుగుతుండటంతో, వీరికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మరింత వేగవంతమైన సేవలు అందించాలనే దిశగా ఈ చర్యలు చేపట్టారు.

# యూకే పర్యటనకు బయలుదేరిన కేటీఆర్

తెలంగాణ రాష్ట్రానికి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విశేష ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో జూన్ 19, 2025 ఉదయం ఆయన బ్రిటన్ పర్యటనకు బయలుదేరారు. ఆక్స్ ఫర్డ్ వేదికపై ముఖ్య అతిది:గా కేటీఆర్ కేటీఆర్ తన యూకే పర్యటనలో ఇంగ్లండ్‌లోని ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ లో రేపు, ఎల్లుండి జరగనున్న ఆక్స్ ఫర్డ్ యా ఫోరం 2025 సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించనున్నారు.




తెలంగాణ అబి .వృద్ధి కథనాన్ని ప్రపంచానికి వివరించనున్న కేటీఆర్ ఆక్స్ ఫర్డ్ వేదికపై భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు అనే ప్రధాన ఇతి వృత్తంతో ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా కేటీఆర్, గతంలో తెలంగాణ రాష్ట్రంలో అంత ర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగి ంచుకున్నారనే అంశాలపై మాట్లాడతారు. సదస్సు ప్రత్యేకత - గ్లోబల్ దృ ష్టికోణం ఈ ఫోరమ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు, పారి శ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ సదస్సులో, సాం కేతికత ద్వారా భారతదేశం సుస్థిర విషయంపై విస్తృతంగా చర్చించనున్నారు. తిరిగి హైదరాబా దుకు రాక ఈ పర్యటన ముగిసిన అనంతరం కేటీఆర్ జూన్ 24న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఆయన పర్యటన తర్వాత కొన్ని కీలక పెట్టుబడుల ఒప్పందాలు, భాగస్వామ్యాల ప్రకటనలు జరిగే అవకాశం ఉన్నదని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బోనాల పండుగ నిర్వహణ వేళ..

బీజేపీ నేత, తెలంగాణ ఎమ్మెల్యే తి. రాజా సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు.బోనాల పండుగ నిర్వ హణకు సమయం దగ్గర పడుతున్న వేళ రాజా సింగ్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. బోనాల వేళ అలాంటి వారిని ఆలయంలోనికి అనుమతించవద్దని రాజా సింగ్ సూచించారు. ఆయన ఎవరిని గుడిలోకి రానివ్వొద్దని చె ప్పారంటే మందుబాబులను, అవును కొందరు ప్రబుద్ధులు మద్యం సేవించి ఏమాత్రం ఆలోచన లేకుండా పవిత్రమైన ఆలయంలోకి వస్తుంటారు. అదిగో అలాంటి వారిని ఆలయాల్లోకి అనుమతించవద్దని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సూచించారు.బోనాల పండుగ నిర్వహణ వేళ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆలయ కమిటీ సభ్యులకు పలు కీలక సూచనలు చేశారు. వీటిల్లో ముఖ్యమైనది మందు బాబులను ఆలయాల్లోకి అనుమతించవద్దని కోరడం. బోనాల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఆలయం వద్ద మద్యం సేవించి ఆలయంలోకి రావద్దు అని రాసి ఉన్నబ్యానర్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఎమ్మెల్యే రాజా సింగ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.బోనాలు అంటే మన దృష్టిలో పవిత్రమైన పండుగ.


# ఏపీలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల చేయనున్న ప్రభుత్వం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి మానవతా దృక్పథాన్ని ప్రదర్శించింది. జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న మంచి ప్రవర్తన కలిగిన 17 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ ప్రతిపాదనలను మంత్రి వర్గం ఆమోదించింది. సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ, ఖైదీల శిక్షలో భాగంగా వారి ప్రవర్తన, ఒప్పంద నిబద్ధతను జైళ్ల శాఖ సవివరంగా పరిశీలించింది.ఈ 17 మంది ఖైదీలు2025 ఫిబ్రవరి 1 వరకు శిక్ష అనుభవించాల్సిన ఖైదీ లను విడుదల చేస్తున్నారు. విడుదలైన ఖైదీలు కొన్ని షరతులు పాటించాల్సి ఉంటుంది. ఖైదీలు విడుదల సమయంలో రూ.50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలి.ఈ ఖైదీలు జైలు నుంచి విడుదలైన తర్వాత, వారు పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాల్సి ఉంటుంది. మంచి ప్రవర్తన అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరు కావాల్సి ఉంటుంది. విడుదలైన ఖైదీలు మళ్లీ నేరం చేస్తే, వారిని తిరిగి అరెస్టు చేస్తారని ప్రభుత్వం తెలిపింది. మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలకు ఇది ఒక అవకాశం,వారు తమ జీవితాలను మార్చుకోవడానికి ఉపయోగంగా ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాను సిద్ధం చేయాలని జైళ్ల శాఖ డీజీ ని ఆదేశించింది. అర్హులైన ఖైదీలను ఏటా ఫిబ్రవరి, జూన్, అక్టోబరు 1వ తేదీల్లో విడుదల చేస్తారు.ముందుస్తు విడుదల కోసం హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. విడుదలైన ఖైదీలు వీరిలో న్యాయశాఖ కార్యదర్శి, డీజీపీ, నిఘా విభాగాధిపతి, జైళ్ల శాఖ డీజీ, సీఐడీ ప్రధాన న్యాయ సలహాదారు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.ఈ కమిటీ ఖైదీల వివరాలను పరిశీలిస్తుంది. అర్హత లేని వారిని తిరస్కరిస్తుంది. సత్ప్రవర్తన తో ముందుస్తు విడుదలకు అర్హత పొందిన ఖైదీలు వ్యక్తిగతంగా రూ.50 వేలకు పూచీకత్తు విడుదలకు అర్హత పొందిన ఖైదీలు వ్యక్తిగతంగా వేలకు పూచీకత్తు సమర్పించాల్సి ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. జైలు నంచి విడుదలైన ఖైదీలు మంచిగా ప్రవర్తిస్తామని హామీ ఇవ్వాలి. విడుదల తర్వాత వారు ఏదైనా నేరం చేస్తే, వారి క్షమాభిక్ష రద్దవుతుందనే నిబంధణల్ని విధించింది ప్రభుత్వం.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై హైకోర్టులో హర్షకుమార్ పిల్

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో మాజీ ఎంపీ హర్షకుమార్‌కు హైకోర్టు షాక్ ఇచ్చింది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ మాజీ ఎంపీ హర్షకుమార్ పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నిన్న విచారణకు స్వీకరించింది. పిటిషనర్ తరపు న్యాయవాది బి. బాల వాదనలు వినిపిస్తూ, పాస్టర్ ప్రవీణ్ మరణంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. హైకోర్టు ధర్మాసన ప్రశ్నలు వ్యాఖ్యలు ఈ క్రమంలో ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. ప్రవీణ్ హత్యకు గురయ్యాడనేందుకు ఆధారాలు ఉన్నాయా అని పిటిషనర్ హర్షకుమార్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. అంతేకాకుండా మద్యం దుకాణం వద్ద ప్రవీణ్ ఉన్నట్లు ఫోటోలు, ఆ తర్వాత వాహనం నడిపినట్లు ఆధారాలు ఉన్నాయని, ఆ రెండు చర్యలు ప్రమాదకర కలయిక అని వ్యాఖ్యానించింది. హర్షకుమార్ దాఖలు చేసిన పిల్ ఏమిటి? పిల్ వేయడానికి పిటిషనర్ ప్రవీణ్ కుటుంబ సభ్యులు కారు కదా అని ప్రశ్నించింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై రెండు పిల్‌లు దాఖలై ఉండగా, మరో పిల్ వేయాల్సిన అవసరం ఏముందని కూడా ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రీ వద్ద రెండు వారాల్లో రూ.5 లక్షలు జమ చేయాలని హర్షకుమార్ ను ఆదేశించింది. సొమ్ము జమ చేసిన తర్వాత పిల్‌పై విచారణ జరుపుతామని పేర్కొంది. గతంలో దాఖలైన పిటిషన్లతో దీనిని జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హర్షకుమార్‌కు ఖర్చుతో కూడిన ఆదేశం విచారణకు ముందుగా రూ.5 లక్షలు హైకోర్టు రిజిస్ట్రీ వద్ద జమ చేయాలని ఆదేశించింది. ఈ సొమ్ము జమ చేసిన తర్వాత మాత్రమే వివరణాత్మక విచారణ జరుపుతామని పేర్కొంది. పైగా, ఇప్పటికే ఉన్న రెండులతో ఈ పిటిషన్‌ను కలపాలని రిజిస్ట్రీకి ఆదేశించింది. హైకోర్టు స్పందన ద్వారా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను వినిపించడంలో న్యాయ సమర్థత, ఉద్దేశ్యం ఉన్నాయా అనే అంశాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. హర్షకుమార్ వేసిన శి.లిపై తగిన ఆధారాలు లేకపోతే విచారణ ముందుకెళ్లదని సంకేతం ఇచ్చింది.



# రైలు టికెట్లు రద్దు ఛార్జీల పై.. ఐఆర్‌సీటీసీ క్లారిటీ


రైల్వే ప్రయాణాలు భారతదేశంలో కోట్లాది మంది ప్రజలకు ముఖ్యమైనదిగా మారాయి. చాలా మంది రోజూ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. అందుకే దూర ప్రాంతాలకు వెళ్లాలనుకునేవారు ముందుగానే రిజర్వేషన్ చేసుకుంటారు. అయితే, అనేక సందర్భాల్లో మనం బుక్ చేసిన టికెట్లను రద్దు చేసుకోవాల్సిన అవసరం వస్తుంది. అంతేకాకుండా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న టికెట్లు కూడా చివరి నిమిషంలో క్యాన్సిల్ అవుతూ ఉంటాయి.అయితే ఇలాంటి సందర్భాల్లో డబ్బులు ఎన్ని కట్ అవుతాయి అనే సందేహాలు చాలా మంది ప్రయాణికుల్లో ఉంటాయి. ఇదే సమయంలో డబ్బులు ఎంత కట్ అవుతాయో, రిఫండ్ వస్తుందా అన్న విషయాల్లో అనేక సందేహాలు ప్రయాణికుల్లో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ తాజాగా స్పష్ట తనిచ్చింది.టికెట్ రద్దు చేసి నప్పుడు లేదా వెయిట్‌లిస్ట్ టికెట్లు ఆటోమేటిక్‌గా రద్దయిన సంద ర్భాల్లో తమ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయబడవని ఐఆర్ సీటీసీ స్పష్టం చేసింది. ఛార్జీని ఈ ఛార్జీని ఈ మేరకు ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కు స్పం దిస్తూ క్లారిటీగా వివరాలు వెల్లడి ంచింది. ట్రైన్ టికెట్ బుక్ చేసే సమయంలో ఆన్‌లైన్ సేవల కోసం ఐఆర్‌సీటీసీ వసూలు చేసే నామ మాత్రపు కన్వీనియన్స్ ఫీజును టికెట్ రద్దు అయితే తిరిగి చెల్లించడం జరగదని తెలి పింది. ఎందుకంటే ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ సేవలు ఇప్పటికే అందిం చబడినందున వాటిని తిరిగి ఇవ్వలేమని వెల్లడించింది. ఒకవేళ కన్ఫర్మ్ అయిన టికెట్‌ను రద్దు చేసినప్పుడు రైల్వే రిఫండ్ రూల్స్ పాలసీ ప్రకారం పీఆర్ఎస్ (ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్) ద్వారా రూ. 60 క్లర్కేజ్ ఛార్జీని మినహాయించి మిగిలిన డబ్బును చెల్లిస్తామని ఐఆర్‌సీటీసీ పేర్కొంది. ఈ క్లర్కేజ్ ఛార్జీ ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసిన టికెట్లకు రైల్వే కౌంటర్ల వద్ద బుక్ చేసిన టికెట్లకు ఒకే విధంగా ఉంటుందని స్పష్టం చేసింది. తప్పుడు సమాచారం అంటే ఈ క్లర్కేజ్ ఛార్జీని ఐఆర్‌సీటీసీ నేరుగా తీసివేయదని ఇది రైల్వే శాఖ సాధారణ రిఫండ్ నిబంధనల్లో భాగమని తేల్చి చెప్పింది.రైలు టికెట్ల రద్దు, వెయిట్‌లిస్ట్ టికెట్లు ఆటోమేటిక్‌గా రద్దు అయినపుడు ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాటి కారణంగా సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు సమాచారం నేపథ్యంలో దీనిపై ఒక క్లారిటీ ఇచ్చేందుకు ఐఆర్‌సీటీసీ ఈ ట్వీట్ చేసింది. రైల్వే ప్రయాణికులు ఛార్జీల పట్ల గందరగోళానికి గురవడం లేదా ఐఆర్‌సీటీసీ అదనంగా, అసంబద్ధమైన ఛార్జీలను వసూలు చేస్తుందని తప్పుగా భావించడం వంటివి జరుగుతున్నాయనే వాదనలు వెల్లువెత్తుతున్న వేళ క్లారిటీ ఇచ్చింది. ఇలా వివరణ ఇవ్వడం ద్వారా ఐఆర్‌సీటీసీ తమ కార్యకలాపాల్లో పారదర్శకతను పెంచాలని, ప్రయాణికుల నమ్మకాన్ని పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# మాజీ మంత్రి అక్రమ ఆర్జనపై ఐటీ


## సోదాలు .. 20 చోట్ల తనిఖీలు

దివంగత ఒడిశా మాజీ మంత్రి , సీనియర్ బీజేపీ నేత నబా కిశోర్ దాస్‌కు సంబంధించిన అక్రమార్జన కేసులో ఇవాళ ఆదాయం పన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వ హిస్తున్నారు. సుమారు 20 ప్రదేశాల్లో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఐటీ సెర్చ్ సుమారు 20 ప్రదే శాల్లో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇవాళ ఉదయం 5 గంటలకు ఐటీ సెర్చ్ ఆపరేషన్ మొదలైంది. జార్సుగూడ, సంబల్‌పూర్, న్యూఢిల్లీల్లో ఉన్న దివంగత మాజీ మంత్రి నివాసాలతో పాటు బంధువులు, అనుబంధ వ్యాపారవేత్తల ఇండ్లల్లోనూ ఐటీ శాఖ తనిఖీలు నిర్వహిస్తున్నది.




# జస్టిస్ వర్మ ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు నిజమే

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో కాలిపోయిన కరెన్సీ నోట్లు బయటపడిన ఘటన వాస్తవమేనని సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ తేల్చిచెప్పింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానానికి 60 పేజీల సంచలన నివేదికను సమర్పించింది. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయి, ఎలాంటి విధులు కేటాయించబడని జస్టిస్ వర్మను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కమిటీ బలంగా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని తుగ్లక్ క్రెసెంట్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక బంగళాలోని స్టోర్‌రూమ్ లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఈ నోట్ల కట్టలు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఆ స్టోర్‌రూమ్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యుల నియంత్రణలోనే ఉండేదని, ఇందుకు తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని కమిటీ స్పష్టం చేసింది. మార్చి 15వ తేదీ తెల్లవారుజామున ప్రమాదంలో దగ్ధమైన నోట్లను అక్కడి నుంచి తొలగించడమే దీనికి ప్రధాన సాక్ష్యమని పేర్కొంది. అంత పెద్ద మొత్తంలో నగదును నివాసంలో ఉంచడం అత్యంత అనుమా నాస్ప దమని కమిటీ వ్యాఖ్యానించింది. వర్మ కుమార్తె, ఆయన వ్యక్తిగత కార్యదర్శి లను కూడా విచారించారు పది రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించిన కమిటీ, వారి వాంగ్మూలాలను వీడియో రికార్డింగ్ చేసింది. గదిలో నేలపై భారీగా రూ.500 నోట్ల కట్టలు పడి ఉన్నాయి. నా జీవితంలో అంత డబ్బు చూడలేదు" అని ఓ కీలక సాక్షి చెప్పినట్లు తెలిసింది. జస్టిస్ వర్మ కుమార్తె, ఆయన వ్యక్తిగత కార్యదర్శి రాజేందర్ సింగ్‌ను కూడా విచారించారు. కాలిపోయిన నోట్ల వివరాలను అగ్నిమాపక సిబ్బంది నమోదు చేయకుండా రాజేందర్ సింగ్ అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ ఘటన వెలుగు చూసిన తర్వాత, మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది.



# జగన్ పై కీలక వ్యాఖ్యలు చేసిన మంత్రి అనగాని





పులివెందుల శాసనసభ్యుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అనగాని సత్యప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. జగన్ వ్యవహారశైలి, తీరుతెన్నులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ మంత్రి, జగన్ మానసిక స్థితి సరిగా లేదని ఎర్రగడ్డ మానసికాసుపత్రి ఆరోగ్య లక్షణాలను జగన్‌లో చూస్తున్నామని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ మాటలు ఉన్మాదపు ప్రతిఫలమా? ఫ్రస్టేషన్‌లో జగన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అనగాని ఆరోపించారు. నెలకు ఒకరోజు ప్రజల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడం, ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. యోగాంధ్ర"తో జగన్‌కి ఉపశమనం కలుగుతుందా? ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం˘యోగాంధ్ర పేరుతో చేపట్టిన యోగా ప్రచార కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, మంత్రి అనగాని మాట్లాడుతూ - అల్లర్లు సృష్టించడం మానుకుని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. అతని మానసిక ఒత్తిడులు కొంతైనా తగ్గుతాయి.

# వేద మంత్రాలతో మోదీని స్వాగతించిన క్రొయేషియన్లు..




భారత ప్రధాని నరేంద్ర మోదీ,బాల్కన్ దేశం క్రొయేషియాకు పర్యటన చేసిన తొలి భారత ప్రధానిగా చరిత్రలో నిలిచారు. ఆయన జూన్ 18న జాగ్రెబ్ నగరానికి చేరుకున్న సమయంలో అక్కడి భారతీయులు చెల్లించిన ఆత్మీయ స్వాగతం విశేషంగా నిలిచింది. హోటల్ ఎదుట వందే మాతరం, భారత్ మాతా కీ జై నినాదాలు మార్మోగాయి. భారతీయ సంప్రదాయ నృత్యాలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు సందడిని సృష్టించాయి.ఈ సందర్భంగా జాగ్రెబ్‌లో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది.భారతీయ ఆనవాయితీకి సలామ్ ఇచ్చిన కొందరు క్రొయేషియా జాతీయులు, మోదీతో కలిసి గాయత్రీ మంత్రాన్ని పఠించారు. అటు సంస్కృత శ్లోకాలతో కూడిన ఉచ్చారణకు అక్కడి మైదానం ధ్వనితమైంది. ఈ అద్భుత ఘట్టాన్ని మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో వీడియో రూపంలో పంచుకున్నారు.సంస్కృతికి గౌరవం కలిగిన ఘనం" – మోదీ ఈ సందర్భంగా మోదీ ట్వీట్ చేస్తూ,సంస్కృతిక బంధాలు బలంగా ఉన్నాయి. జాగ్రెబ్‌లో లభించిన స్వాగతం గర్వపడేలా చేసింది. భారతీయ సంస్కృతికి ఇక్కడ గౌరవం అనుభవించడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. తరువాత రెండు నిమిషాల వీడియోతో కూడిన మరో ట్వీట్‌లో, జాగ్రెబ్ పర్యటన స్మరణీయంగా మిగిలిపోతుంది. ఇరు దేశాల బంధాన్ని బలోపేతం చేయడంలో ఇది మైలురాయిగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ప్రవాస భారతీయులపై మోదీ ప్రశంసలు క్రొయేషియాలోని భారతీయుల సముదాయంపై మోదీ ప్రశంసలు కురిపించారు. "ఇక్కడి భారతీయులు, క్రొయేషియా అభివృద్ధిలో భాగమయ్యారు. తమ మూలాలను మరవకుండా, భారతీయతను గౌరవిస్తున్నారు. వారితో నా సంభాషణ అద్భుతమైన అనుభవంగా మారింది" అని మోదీ వెల్లడించారు.ప్రత్యేక ఆతిథ్యం – విమానాశ్రయానికి క్రొయేషియా ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్‌కోవిచ్ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఇది ఆతిథ్య పరంపరలో అరుదైన ఘట్టంగా నిలిచింది. జీ7 సదస్సు అనంతరం కెనడా నుంచి సైప్రస్‌ను సందర్శించిన మోదీ, ఆ తరువాత క్రొయేషియాకు పయనమయ్యారు.



## నష్టాల్లో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9.19 సమయంలో సెన్సెక్స్ 200 పాయింట్లు పతనమై 81,244 వద్ద, నిఫ్టీ 57 పాయింట్లు తగ్గి 24,754 వద్ద ట్రేడవుతున్నాయి. సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా, మెట్రోపోలీస్ హెల్త్‌కేర్, ఏషియన్ ఇండియా గ్లాస్, స్ట్రైట్ టెక్నాలజీస్ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్, వరుణ్ బేవరేజస్, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫ్యూజన్ ఫైనాన్స్ నష్టాల్లో మొదలయ్యాయి. రియాల్టీ, ఎనర్జీ, పీఎస్‌యూ రంగాల సూచీలు పుంజుకోగా.. మెటల్, ఆటో, పవర్, టెలికం సూచీలు కుంగాయి.ఆసియా పసిఫిక్ మార్కెట్లు నష్టాల్లో ఆసియా పసిఫిక్ మార్కెట్లలోని ప్రధాన సూచీలు మొత్తం నష్టాల్లోనే ట్రేడవుతున్నాయి. షాంఘై 0.86, జపాన్ నిక్కీ 0.71, హాంకాంగ్ హెచ్‌ఎస్‌ఐ 1.85, దక్షిణ కొరియా కోస్పీ0.26, ఆస్ట్రేలియా ఏఎస్‌ఎక్స్ 0.03 శాతం నష్టపోయాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత బలహీనపడి 86.53 వద్ద మొదలైంది. నిన్న సాయంత్రం రూ.86.48 వద్ద ముగిసింది.ఫెడ్ రిజర్వ్ కీలక నిర్ణయం అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్.. అంచనాలకు తగ్గట్లుగానే కీలక రేట్లను వరుసగా నాలుగో సమీక్షలోనూ యధాతథంగా కొనసాగించింది. ఇజ్రాయెల్‌ఇరాన్ యుద్ధం వల్ల అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న నేపథ్యంలో, కీలక వడ్డీ రేటును మార్పు లేకుండా 4.254.5 శాతం వద్దే ఉంచింది. దీర్ఘకాలంలో గరిష్ఠ ఉపాధి సాధించేందుకు, ద్రవ్యోల్బణాన్ని 2 శాతం లోపునకు తెచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం ఫెడ్ వెల్లడించింది. తాజా నిర్ణయం ప్రభుత్వానికి 90 , అంతకుమించి వాటా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) షేర్లను స్టాక్‌ఎక్స్ఛేంజీల నుంచి స్వచ్ఛందంగా డీలిస్టింగ్ చేసుకునేందుకు ప్రత్యేక చర్యలను సెబీ చేపట్టింది. డీలిస్టింగ్ ప్రక్రియకు మూడింట రెండొంతుల మంది ప్రజా వాటాదార్ల ఆమోదం తెలపాలనే నిబంధన నుంచి వీటికి సడలింపును ఇచ్చింది.

# ఇరాన్ ఉద్రిక్తతల నడుమ పాక్ ఆర్మీ చీఫ్‌తో ట్రంప్ భేటీ.





ప్రస్తుతం ప్రపంచంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిఫ్ మునీర్ అమెరికా పర్యటన కొత్త చర్చలకు దారితీస్తోంది. ఆయన వాషింగ్టన్ వచ్చిన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వైట్‌హౌస్ కేబినెట్ రూమ్‌లో వీరిద్దరికీ విందు ఏర్పాటు కావడం అరుదైన విషయం. సాధారణంగా సైన్యాధినేతలకు ఇలా అగ్రరాజ్యం గౌరవం ఇవ్వడం చాలా ప్రత్యేకం.ఈ భేటీ కొద్దిపాటి సందర్శనలా కనిపించినా, మూసివేసిన తలుపుల వెనక అత్యంత కీలక చర్చలు జరిగాయని తెలుస్తోంది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పీక్‌కు చేరిన సమయంలో, పాకిస్థాన్‌కు ఇరాన్‌తో ఉన్న సంబంధాలు ఈ భేటీకి ప్రాధాన్యతనిచ్చాయి. జనరల్ మునీర్‌కు ఇచ్చిన గౌరవాన్ని పాక్ ప్రభుత్వం దౌత్యపరంగా గొప్ప విజయంగా పరిగణిస్తోంది. ఇలాంటి ఆహ్వానం గతంలో కేవలం పాకిస్థాన్ మాజీ అధ్యక్షులకే మాత్రమే లభించింది.భారత్‌పాక్ విషయంలో ట్రంప్ పాత పాటే ఇదిలా ఉంటే, ట్రంప్ మళ్లీ భారత్‌పాక్ సమస్యపై తన జోక్యం గురించి వ్యాఖ్యానించారు. అణ్వాయుధాలు కలిగిన ఈ రెండు దేశాల మధ్య యుద్ధం జరగకుండా తన ప్రయత్నాలు కీలకమైయ్యాయని అన్నారు. మునీర్, మోదీ ఇద్దరూ నిశ్చలంగా వ్యవహరించడంతో యుద్ధాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు.మోదీ ఫోన్‌కాల్, ట్రంప్‌అమెరికా తిరుగు ప్రయాణం జీ7 సదస్సు తర్వాత ట్రంప్ అకస్మాత్తుగా అమెరికాకు తిరిగొచ్చారు. ఆ వెంటనే ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా వెళ్లమని మోదీని ఆహ్వానించినా, ఆయనకు ఇప్పటికే నిర్ణయించిన కార్యాక్రమాల కారణంగా అదేవిధంగా జరగలేదని భారత విదేశాంగ శాఖ తెలిపింది.

# ఇరాన్ ప్రజలకు ఇజ్రాయెల్ హెచ్చరిక



ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు మరింతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది ఇజ్రాయెల్. ఇరాన్‌లోని అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ సమీప ప్రజలకు ఐడీఎఫ్ హెచ్చరికలు జారీ చేసింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని తెలిపింది. ఈ మేరకు ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ టెహ్రాన్‌కు నైరుతి దిశలో 250 కిలోమీటర్లు (155 మైళ్ళు) దూరంలో ఉంది. హెవీ వాటర్ న్యూక్లియర్ రియాక్టర్ ను చల్లపరచడానికి సహాయపడుతుంది. కానీ ఇది అణ్వాయుధాల్లో ఉపయోగించగల ప్లూటోనియమును ఉత్పత్తి చేస్తుంది. ఇరాన్‌లోని అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ సమీపంలో నివసిస్తున్న ప్రజలకు ఇజ్రాయెల్ ।దీసీ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలను ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని సూచించింది. ఈ ప్రాంతానికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం శ్రీ (మునుపటి ట్విట్టర్)లో పోస్ట్ చేసింది. అరాక్ రియాక్టర్ టెహ్రాన్‌కు 250 కి.మీ దూరంలో ఉంది. ఈ రియాక్టర్ ప్లూటోనియం ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో ఉన్నది.దాడుల్లో కనీసం 639 మంది మరణించారు.మరోవైపు ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో కనీసం 639 మంది మరణించగా,1,329 మంది గాయపడినట్లు వాషింగ్టన్ కు చెందిన హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ సంస్థ తెలిపింది. వారిలో 263 మంది సామాన్య ప్రజలు కాగా, 154 మంది భద్రతా సిబ్బంది గుర్తించినట్లు పేర్కొంది. ప్రతీకారంగా ఇరాన్ చేసిన దాడుల్లో ఇజ్రాయెల్ లో 24 మంది మృతి చెందగా, వందలాది మంది గాయపడినట్లు చెప్పింది. అయితే, ఇరాన్ ప్రభుత్వం తెలిపిన గణాంకాల ప్రకారం 224మంది మృతి చెందగా, గాయపడిన వారి సంఖ్య 1,277గా పేర్కొంది.శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాము: ఇరాన్ దౌత్యవేత్త జావాద్ హెస్సేనీ మరోవైపు ఇరాన్‌లోని పలు ప్రాంతాలపై వరుస దాడులు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రతిచింది. గురువారం టెహ్రాన్ లోని 20పైగా సైనిక లక్ష్యాలపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. వాటిల్లో యురేనియం సెంట్రిఫ్యూజ్‌లు, అణ్వాయుధ పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు ఉన్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్‌ఇరాన్ వివాదంపై రష్యా, చైనా, పాకిస్థాన్ అభ్యర్థన మేరకు యూఎన్ భద్రతా మండలి శుక్రవారం రెండో అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి మధ్యవర్తిత్వం వహించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ముందుకొచ్చారు. ఇజ్రాయెల్ భద్రతా సమస్యలను తగ్గించుకుంటూ, టెహ్రాన్ శాంతియుత అణు కార్యక్రమాన్ని కొనసాగించడానికి అనుమతించే పరిష్కారాన్ని చర్చించడంలో రష్యా చేయగలదని సూచించారు. మరోవైపు తమ దేశం శాంతి చర్చలకు సిద్ధంగా ఉందని భారత్ లోని ఇరాన్ దౌత్యవేత్త జావాద్ హెస్సేనీ అన్నారు. కానీ ముందుగా ఇజ్రాయెల్ సైనిక చర్యను ఖండించాలని పేర్కొన్నారు. విద్యార్థులతో సహా భారతీయ పౌరులను సురక్షితంగా తరలించేలా చూస్తామని అన్నారు.

# మొబైల్ కనెక్టివిటీ లేని ప్రాంతాలకు శాటిలైట్ ఇంటర్నెట్



స్మార్ట్‌ఫోన్ల కు నేరుగా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు అమెరికాకు చెందిన శాటిలైట్ల తయారీ సంస్థ ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌కు పోటీ సంస్థ ఏఎస్‌టీ. అంతరిక్ష ఆధారిత సెల్యులార్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను తీసుకొస్తున్న తొలి, ఏకైక కంపెనీ ఇదే. వాణిజ్య సేవలు, ప్రభుత్వ అప్లికేషన్ల కోసం ఈ నెట్‌వర్క్‌ను డిజైన్ చేసినట్లు వొడాఫోన్ ఐడియా వివరించింది. భారత్‌లో మొబైల్ అనుసంధానం లేని ప్రాంతాల్లో విస్తరించడం కోసం ఇరు కంపెనీలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. అంతరిక్షాన్ని ఉపయోగించుకుని ప్రస్తుత మొబైల్ ఫోన్లలోనే వాయిస్, వీడియో కాల్ సేవలు అందించడం ద్వారా ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ చరిత్ర సృష్టించిందని వెల్లడించింది.విప్లవాత్మక శాటిలైట్ సెల్యులార్ నెట్‌వర్క్ అదనంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ లేదా పరికరాల సహకారం లేదా అప్‌డేట్‌ల అవసరం లేకుండానే, స్మార్ట్‌ఫోన్లకు నేరుగా స్పేస్ ఆధారిత సెల్యులార్ నెట్‌వర్క్‌ను అందించే వీలును ఏఎస్‌టీ, వొడాఫోన్‌ఐడియా భాగస్వామ్యం కల్పిస్తోంది. వొడాఫోన్ కున్న దేశీయ నెట్‌వర్క్, ఏఎస్‌టీకున్న విప్లవాత్మక సాంకేతికత ఒక దగ్గరికి వచ్చిందని పేర్కొంది.4జి, 5జి నెట్‌వర్క్‌లు నేరుగా అంతరిక్షం నుంచి మా అంతరిక్ష ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఎలా పనిచేస్తుందో నిరూపించడానికి భారత్ వంటి విస్తృత, చురుకైన టెలికాం మార్కెట్ సరైన ఎంపిక అవుతుంది. మా కవరేజీని విస్తృతం చేయడంతో పాటు, కనెక్టివిటీకి ఉన్న అడ్డంకులను తొలగిస్తున్నాం. స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచే 4జీ, 5జీ సేవలు అందిస్తామ్మని ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ క్రిస్ ఐవరీ పేర్కొన్నారు.భారత టెలికాం విపణిలో పోటీ పరిస్థితి మనదేశంలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించడానికి ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్‌లింక్‌కు టెలికాం విభాగం (డాట్) లైసెన్సు మంజూరు చేసింది. అయితే స్టార్‌లింక్ సేవలు పొందాలనుకునేవారు ప్రత్యేకంగా పరికరాలను కొనాల్సి ఉంటుంది. స్టార్‌లింక్‌తో అంబానీకి చెందిన జియో, సునీల్ మిత్తల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలకు మనదేశ టెలికాం విపణిలో 70 శాతానికి పైగా వాటా ఉంది. ఏఎస్‌టీ నెట్‌వర్క్ మాత్రం ప్రత్యేక పరికరాలు లేకుండానే, నేరుగా 4జీ, 5జీ సేవలను మొబైల్‌కు అందిస్తామంటోంది.సేవలు ప్రారంభించే సమయం ఇంకా వెల్లడించలేదు ఈ సేవలను ఎపుడు ప్రారంభించేదీ వొడాఫోన్ ఐడియా వెల్లడించలేదు. ఈ విషయమై కంపెనీ ప్రతినిధి సరైన సమయంలో సమాచారం ఇస్తామ్మని మాత్రమే తెలిపారు. వొడాఫోన్ ఐడియా ప్రమోటరు సంస్థ వొడాఫోన్ పీఎల్‌సీ ఇప్పటికే ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్‌తో ఒప్పందంపై సంతకాలు చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భారతదేశం లోని కనెక్టివిటీ లేని ప్రాంతాలకు మొబైల్ ఇంటర్నెట్ విస్తరణ జరుగనుంది. టెలికాం రంగంలో ఇది ఒక చారిత్రక మలుపుగా పేర్కొనవచ్చు.


# అమెరికా విద్యార్థి వీసా ఇంటర్వ్యూలు ప్రారంభం

అమెరికాలోని వివిధ యూనివర్సిటీల్లో చదువుకునేందుకు.. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఎదురుచూస్తూ ఉంటారు. అయితే ఏటా ఆయా దేశాలకు కొన్ని ఇంటర్వ్యూలు నిర్వహించి.. స్టూడెంట్ వీసాలు జారీ చేస్తూ ఉంటుంది. కానీ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. వీసాల విషయంలో కఠిన నిబంధనలు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం.. అమెరికాలో విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేశారు. అయితే తాజాగా దాన్ని మళ్లీ ప్రారంభించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. దీంతో అమెరికా స్టూడెంట్ వీసాల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు పండగ లాంటి వార్త అని నిపుణులు చెబుతున్నారు. కానీ వీసా కోసం అప్లై చేసుకునే స్టూడెంట్స్ సోషల్ మీడియా అకౌంట్లను తప్పనిసరిగా చెక్ చేస్తామని(సోషల్ మీడియా వెట్టింగ్) వెల్లడించారు.సోషల్ మీడియా ఖాతాలను చెక్ చేస్తాం అయితే సోషల్ మీడియా వెట్టింగ్ చేయడం వల్ల అమెరికాలోకి వచ్చే ప్రతీ వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. అమెరికా వీసా కోసం అప్లై చేసే స్టూడెంట్స్ వాడే సోషల్ మీడియా ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు పూర్తిగా తనిఖీ చేయనున్నారు. ఇందుకోసం దరఖాస్తుదారులు వారు ఉపయోగించే సోషల్ మీడియా ప్రొఫైళ్లలో ప్రైవేట్ సెట్టింగ్స్‌ను మార్చి పబ్లిక్ ఆప్షన్ పెట్టుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో..



అమెరికా స్టూడెంట్ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను ట్రంప్ సర్కార్ ఈ ఏడాది మే చివరి వారం నుంచి తాత్కాలికంగా నిలిపివేసింది. అమెరికా విద్యార్థి వీసా జారీకి అవసరమైన సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలించేందుకు సన్నాహాలు చేస్తున్నామని.. అందుకే ఈ అమెరికా స్టూడెంట్ వీసాల జారీని ఆపేసినట్లు అప్పట్లో అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా కొత్త మార్గదర్శకాల ప్రకారం.. సోషల్ మీడియా వెట్టింగ్ కంపల్సరీ చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను మళ్లీ తీసుకువచ్చింది.సోషల్ మీడియా వెట్టింగ్ అంటే ఏంటి? అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారికి ఇవ్వాలా.. వద్దా అనే విషయాన్ని అంచనా వేసేందుకు.. వారి ఆన్‌లైన్ యాక్టివిటీని ఇమ్మిగ్రేషన్ అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే సోషల్ మీడియా వెట్టింగ్ అని పిలుస్తారు. వీసా కోసం అప్లై చేసుకున్న విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి.. ఎలాంటి తప్పులు లేవు అని నిర్ధారించుకున్న తర్వాతే వీసాలను జారీ చేస్తారు. ఎవరైనా విద్యార్థి తమ సోషల్ మీడియాలో ఖాతాల్లో అమెరికాకు వ్యతిరేకంగా ఏదైనా వ్యతిరేక పోస్టులు పెట్టారా అనేది చెక్ చేస్తారు.

# ఈ నెల 28 న కొండాపూర్ ఫ్లై ఓవర్ ప్రారంభం



గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, శిల్ప లేఅవుట్ ఫేజ్ వన్ ఫ్లైఓవర్ ఉండగా ప్రస్తుతం శిల్పా లే అవుట్ ఫేజ్ టు ఫ్లైఓవర్ నిర్మాణం జరిగింది. ఇది అందుబాటులోకి వస్తే ముఖ్యంగా హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వంటి ప్రాంతాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయి.సుందరీకరణతో ఆకర్షణ ప్రస్తుతం ఈ ఫ్లైఓవర్ కు హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ, ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలో రోజూ అనుభవించే ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. గచ్చిబౌలి – కొండాపూర్ మధ్య నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభానికి తుది ముహూర్తం ఖరారైంది. జూన్ 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫ్లైఓవర్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు.శిల్పా లేఅవుట్ ఫేజ్2 ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఈ ఫ్లైఓవర్ కు దివంగత కాంగ్రెస్ నేత పి జనార్దన్ రెడ్డి పేరు పెట్టాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఫ్లైఓవర్ 1.2 కిలోమీటర్ల పొడవుతో, 6 లేన్లతో విస్తరించి ఉంది. దీని నిర్మాణానికి సుమారు 178 కోట్లు ఖర్చయింది. ఇది శిల్ప లేఅవుట్ ఫేజ్1 మరియు గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్‌లకు అనుసంధానంగా పనిచేస్తూ, ట్రాఫిక్ రద్దీని మరింతగా తగ్గించనుంది.ట్రాఫిక్ కష్టాలకు చెక్ ట్రాఫిక్ కష్టాలకు చెక్ ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద నిర్మించిన మూడవ ఫ్లైఓవర్. ఇప్పటికే ఇక్కడ సంబంధించిన చివరి దశ పనులు, పూర్తి, కొనసాగుతున్న సుందరీకరణ ఔటర్ రింగ్ రోడ్ నుంచి కొండాపూర్. హాఫీజ్ పేట వైపు వెళ్లే వాహనదారులకు ఈ ఫ్లైఓవర్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని, ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని, దీనివల్ల ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. త్వరలోనే ఈ ఫ్లైఓవర్ ప్రారంభించనున్న నేపథ్యంలో దీనికి సంబంధించిన పనులు దాదాపు పూర్తయ్యాయి. సుందరీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి.హాఫీజ్‌పేట, కొండాపూర్, గచ్చిబౌలి మార్గాల కోసం కీలకం ఈ ఫ్లైఓవర్ ముఖ్యంగా హాఫీజ్‌పేట నుంచి గచ్చిబౌలి, కూకట్‌పల్లి నుండి మాదాపూర్, మరియు కొండాపూర్ నుండి ఐటీ కారిడార్ వైపు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుంది. ట్రాఫిక్ జామ్‌లు తగ్గడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

## దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్య



హైదరాబాద్ నగరంలో విషాదకర ఘటన జరిగింది. ఐటీ హబ్ హైటెక్ సిటీ సమీపంలోని ప్రసిద్ధమైన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన నగరవాసుల్లో తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఆత్మహత్యకు పాల్పడిన యువతి పేరు సుష్మ (వయస్సు 27)గా పోలీసులు గుర్తించారు.ఆఫీసుకు వెళ్లి తిరిగి రాని యువతి.. కుటుంబంలో ఆందోళన పోలీసుల తెలిపిన సమాచారం ప్రకారం, సుష్మ బుధవారం ఉదయం హైటెక్ సిటీలోని తన కార్యాలయానికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే, సాయంత్రం అయినా ఆమె ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు.దుర్గం చెరువు సమీపంలో మృతదేహం వెలికితీత బుధవారం రాత్రి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సమీపంలో ఒక మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. విచారణ చేపట్టగా, ఆ మృతదేహం సుష్మదిగా నిర్ధారించారు.ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు ప్రస్తుతం పోలీసులు ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా బయటపడలేదు. సుష్మ కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు.ఘటనతో కుటుంబంలో విషాదఛాయలుఈ విషాదకర ఘటన సుష్మ కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది. తల్లిదండ్రులు,సన్నిహితులుకన్నీటిపర్యంతమవుతూ ఆమె ఆత్మహత్యకు గల కారణం ఏమై ఉంటుందో అర్థం కావడంలేదని వాపోతున్నారు.

# గ్లోబల్ ర్యాంకుల్లో భారత విద్యాసంస్థలు రికార్డు..




ప్రపంచ ప్రఖ్యాత క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026 గురువారం విడుదలయ్యాయి. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో రికార్డు స్థాయిలో 54 భారతీయ విద్యాసంస్థలు స్థానం దక్కించుకున్నాయి. దేశంలోని విద్యాసంస్థల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీ ఢిల్లీ)అగ్రస్థానంలో నిలిచింది. అంతర్జాతీయంగా చూస్తే, ఐఐటీ ఢిల్లీ తన ర్యాంకును గణనీయంగా మెరుగుపరుచుకుంది. గతేడాది 150వ స్థానంలో ఉండగా, ఇప్పుడు 123వ స్థానానికి దూసుకెళ్లింది. క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ ఢిల్లీ ఇప్పటివరకు సాధించిన అత్యుత్తమ ర్యాంకు ఇదే కావడం విశేషం.భారత విద్యా రంగానికి భారీ గౌరవం ఈ ఘనతపై కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. భారత ఉన్నత విద్యాసంస్థలు క్యూఎస్ గ్లోబల్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో అపూర్వమైన వృద్ధిని సాధించాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఎక్కువ సంస్థలు ప్రపంచ వేదికపై తమ స్థానాన్ని సంపాదించుకున్నాయి. గత దశాబ్ద కాలంలో క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో భారత్ 390 శాతం అద్భుతమైన వృద్ధిని నమోదు చేసింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జీ20 దేశంగా అవతరించింది" అని పేర్కొంది.ఐఐటీ ఢిల్లీ – దేశంలో టాప్ ర్యాంక్ గతేడాది ర్యాంకింగ్స్‌లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన ఐఐటీ బాంబే, ఈసారి ఐఐటీ ఢిల్లీ తర్వాతి స్థానంలో నిలిచింది. 2025 ర్యాంకింగ్స్‌లో 118వ స్థానంలో ఉన్న ఐఐటీ బాంబే, ఈ ఏడాది 129వ స్థానానికి పడిపోయింది. మరోవైపు ఐఐటీ మద్రాస్ తన పనితీరును మెరుగుపరుచుకుంది. 2025లో 227వ ర్యాంకు నుంచి ఏకంగా 47 స్థానాలు ఎగబాకి, 180వ స్థానాన్ని కైవసం చేసుకుంది.8 కొత్త సంస్థలు ఈ ఏడాది జాబితాలో..ఈసారి క్యూఎస్ ర్యాంకింగ్స్ జాబితాలో ఎనిమిది భారతీయ విద్యాసంస్థలు కొత్తగా ప్రవేశించడం గమనార్హం. ఏ ఇతర దేశం నుంచి కూడా ఇన్ని కొత్త సంస్థలు ఈ జాబితాలో చేరలేదు. ఈ తాజా ర్యాంకింగ్స్‌తో అమెరికా, బ్రిటన్, చైనా తర్వాత ప్రపంచంలో అత్యధిక ప్రాతినిధ్యం కలిగిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. ఈ ఏడాది ర్యాంకులు పొందిన భారతీయ విశ్వవిద్యాలయాల్లో దాదాపు 48 శాతం తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి. ఉద్యోగ కల్పనలో ఖ్యాతి (ఎంప్లాయర్ రెప్యుటేషన్) విషయంలో ప్రపంచంలోని టాప్ 100 సంస్థల్లో ఐదు భారతీయ విద్యాసంస్థలు చోటు దక్కించుకున్నాయి.

# ప్రియుడి మారుపేరుతో సోనమ్ ఫోన్ కాల్స్ గుర్తించిన పోలీసులు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ప్రధాన నిందితురాలిగా రాజా రఘువంశీ భార్య సోనమ్ అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో తాజాగా వెలుగుచూసిన అంశం అందరిలోనూ కలకలం రేపుతోంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో సంజయ్ వర్మ అనే వ్యక్తితో సోనమ్ అత్యధికంగా మాట్లాడినట్లుగా ఫోన్ కాల్ డేటా రికార్డు లో తేలింది.ఆ వ్యక్తి ఎవరు? ఆయన పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలు అందరినీ ఊహలలోకి నెట్టాయి. కానీ తాజాగా పోలీసులు ఈ మిస్టరీను ఛేదించారు. సంజయ్ వర్మ అని నమోదు చేసిన మొబైల్ నంబర్ అసలు పేరు రాజ్ కుశ్వాహా అని నిర్ధారించారు. అంటే సోనమ్‌తో వివాహం జరిగిన తరువాత కూడా ఆమె తన ప్రియుడితో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు తేలింది.పథకం రచించాడనిఇంట్లోవాళ్లకు అనుమానం రాకుండా ఉండేందుకే రాజ్ కుశ్వాహా నంబర్‌ను సంజయ్ వర్మగా సేవ్ చేసుకుందని పోలీసులు వెల్లడించారు.సోనమ్ రఘువంశీ, రాజ్ కుశ్వాహా మధ్య సంబంధం చాలా కాలంగా కొనసాగుతోంది. ఈ ప్రేమ వ్యవహారమే చివరికి హత్యకు దారితీసిందని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్, రాజ్ కుశ్వాహా మధ్య 39 రోజుల వ్యవధిలో 234 సార్లు ఫోన్ కాల్స్ జరిగాయని డేటాలో తేలింది. ఇది చూసిన అధికారులు, వీరిద్దరి మధ్య గాఢమైన సంబంధం ఉందని స్పష్టంగా తెలిపారు.ప్రస్తుతం సంజయ్ వర్మ మొబైల్ స్విచ్ఛాఫ్ ఉంది. ఈ హత్యకు రాజ్ కుశ్వాహానే పథకం రచించాడని పోలీసులు స్పష్టం చేశారు.కాగా, సంజయ్ వర్మ" గురించి తనకు తెలియదని సోనమ్ సోదరుడు గోవింద్ తెలిపారు. ఈ కేసులో సంజయ్ పేరు కూడా వస్తోందని ఇవాళే తెలిసింది" అని ఆయన అన్నారు.రాజా హత్యకు సోనమ్ ముగ్గురు కిరాయి హంతకులను నియమించుకున్నట్లు పోలీసులు గుర్తించారు.ఇండోర్‌కు చెందిన రాజా, సోనమ్‌లకు మే 11న వివాహం జరిగింది. సోనమ్, తన కుటుంబ ఫర్నిచర్ యూనిట్ అకౌంటెంట్ రాజ్‌తో అప్పటికే సంబంధం కొనసాగిస్తోందని పోలీసులు తెలిపారు. పెళ్లి తర్వాత హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఈ జంట, మే 23న నాంగ్రియాట్ గ్రామంలోని హోంస్టే నుంచి బయటకు వెళ్లిన తర్వాత అదృశ్యమయ్యారు. జూన్ 2న రాజా మృతదేహం లభించింది. సోనమ్ జూన్ 8న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ప్రత్యక్షమై నందగంజ్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. అంతకుముందే కిరాయి హంతకులు ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్ కుర్మీలను పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 11న సోనమ్ తన భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది.

# ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడి ఆసుపత్రి నేలమట్టం

ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రతరమైంది. ఈ రెండు దేశాల మధ్య భీకర పోరు రోజురోజుకూ ఉధృతమౌతోంది. వరుసగా ఏడో రోజూ దాడులు ప్రతిదాడులతో అక్కడి నగరాలన్నీ కూడా అట్టుడికిపోతున్నాయి. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రెండున్నర సంవత్సరాలుగా ప్రతీకారదాడులతో ఏడాదిన్నర కాలంగా మధ్య తూర్పు దేశాలు భగ్గుమంటోన్న విషయం తెలిసిందే. రోజుల తరబడి దాడులు ప్రతిదాడులు కొనసాగుతోన్నాయి. ఈ రీజియన్ చల్లారట్లేదు. ఇజ్రాయెల్, గాజా, లెబనాన్ రోజూ పరస్పర దాడులకు దిగుతోన్నాయి. ఇప్పుడు ఇజ్రాయెల్.. ఇరాన్ ను లక్ష్యంగా చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తాజాగా ఇరాన్ తన ప్రతి దాడి తీవ్రతను పెంచింది.బాలిస్టిక్‌మి స్సైళ్లతో విరుచుకుపడు తోంది.బాలిస్టిక్‌మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది. ఈ ఉదయం ఇజ్రాయెల్ పై ఇరాన్ భీకర దాడికి దిగింది. ఈ క్షిపణి దాడిలో బీర్షెవాలోని సోరోకా ఆసుపత్రి ధ్వంసమైంది. ఈ మిస్సైల్ నేరుగా ఆసుపత్రిపై ఢీ కొట్టింది. ఫలితంగా భవనం నేలమట్టమైంది.నిప్పులు చిమ్ముతూ దూసుకొచ్చి బాలిస్టిక్ మిస్సైల్ నేరుగా ఆసుపత్రి భవనాన్ని తాకింది.ఆ వెంటనే పెద్ద శబ్దం చేస్తూ భవనం నేలమట్టమైంది. ఆసుపత్రిలో ప్రమాదకరమైన కెమికల్స్ లీకేజ్‌సొరొకా ఆసుపత్రిపై దాడి చోటు చేసుకోవడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని ఐడీఎఫ్ పేర్కొంది. సోరోకా ఆసుపత్రిలో ప్రమాదకరమైన కెమికల్స్ లీకేజ్ ఏర్పడినట్లు ఇజ్రాయెల్ ఛానెల్ 12 తెలిపింది. ఈ అనుమానంతో ఆ ప్రాంతాన్ని ఖాళీ చేస్తున్నారని వెల్లడించింది. ఆసుపత్రిపై దాడి పట్ల ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ మంత్రి యూరియెల్ బుసో.. ఘాటుగా స్పందించారు. దీన్ని ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు.

వార్త

ఆత్మ వినాశనానికి దారి తీసే
నరక ద్వారములు మూడు ఉన్నాయి.
కామము, క్రోధము, మరియు లోభము
కాబట్టి అందరూ వీటిని విడిచిపెట్టాలి.

- భగవద్గీత

# కర్మ వదిలిపెట్టదని.. గంభీర్‌కు పేసర్ సెటైర్?




టీమిండియా యువ పేసర్ ముఖేష్ కుమార్ తాజా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఐదు టెస్టుల సిరీస్‌కి ముందు ఇలాంటి పోస్టు పెట్టడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టీమిండియా మేనేజ్‌మెంట్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కర్మ ఎవరిని వదిలిపెట్టదని తన ఇన్‌స్టా స్టోరీలో ముఖేష్ కుమార్ హెచ్చరించాడు. కర్మ సమయం కోసం వేచి చూస్తుంది. మీరు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. కర్మ క్షమించదు, అది ఎల్లప్పుడూ ప్రతీకారం తీర్చుకుంటుంది. అని ముఖేష్ కుమార్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. భారత జట్టులోకి అయితే ఈ పోస్ట్ సాధారణంగా పెట్టాడా? ఎవరినైనా ఉద్దేశించి పెట్టాడా? అనే విషయంపై క్లారిటీ లేదు. కుటుంబ సభ్యులను ఉద్దేశించా? లేక కెరీర్‌కు సంబంధించిందా? అనేది కూడా తెలియడం లేదు. కానీ నెటిజన్లు మాత్రం గంభీర్‌ను ఉద్దేశించే ఈపోస్ట్ పెట్టాడని అభిప్రాయపడుతున్నారు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులోకి కొత్తగా హర్షిత్ రాణాను తీసుకోవడంతోనే ముఖేష్ కుమార్ ఈ పోస్ట్ పెట్టాడని కామెంట్ చేస్తున్నారు. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్టులో ముఖేష్ కుమార్ మెరుగైన ప్రదర్శన చేశాడు. బౌలర్లందరిలో అతనే ఎక్కువ వికెట్లు తీసాడు. 92 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. రెండో అనధికారిక టెస్ట్‌లో అతనికి అవకాశం దక్కలేదు. ఆడలేని పరిస్థితి ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు కూడా ముఖేష్ కుమార్ ఎంపికవ్వలేదు. అయితే భారత్‌ఏ జట్టులో భాగంగా ఉన్న హర్షిత్ రాణా ను ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేశారు. జస్‌ప్రీత్ బుమ్రా ఐదు టెస్ట్‌లు ఆడలేని పరిస్థితి నెలకొనడంతో అతనిని బ్యాకప్‌గా తీసుకున్నారు. అయితే భారత్‌ఏ తరఫున మెరుగైన ప్రదర్శన చేసిన తనను కాకుండా హర్షిత్ రాణాను తీసుకోవడంపై ముఖేష్ కుమార్ ఆగ్రహానికి గురైనట్లు అర్థమవుతోంది. ఈ క్రమంలోనే అతను గంభీర్‌ను ఉద్దేశించి కర్మ పోస్ట్ పెట్టాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# సౌత్ ఇండస్ట్రీ నా కెరీర్‌ను మార్చేసిందన్న జెనీలియా



తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నటి జెనీలియా దేశ్‌ముఖ్ మళ్లీ వెండితెరకు రీ ఎంట్రీ ఇస్తోంది. బొమ్మరిల్లు, సత్యం, హ్యాపీ, ఢీ, రెడీ, సై వంటి విజయవంతమైన చిత్రాల్లో తన చిలిపి అభినయంతో, ఆకర్షణీయమైన హావభావాలతో ప్రేక్షకుల్ని మనమొదటి చూపులోనే ఆకట్టుకున్న ఈ అందాల భామ, తక్కువ కాలంలోనే టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ప్రత్యేకంగా ఆమెకు తెలుగులో ఉన్న అభిమాన గణాన్ని ఎవరూ ఊహించలేరు. కానీ బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న అనంతరం, తన కుటుంబ జీవితం మీద దృష్టి పెట్టిన జెనీలియా అనంతరం సినిమాలకు దూరమైంది. అభిమానులు ఎన్నో సంవత్సరాలుగా ఆమెను వెండితెరపై మళ్లీ చూడాలని ఆశపడుతుండగా, ఆ ఆశను నిజం చేస్తూ ఇప్పుడు జెనీలియా ఒక ఆసక్తికరమైన పాత్రతో మళ్లీ వస్తోంది. సినిమా అనుభవాలను తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సితారే జమీన్ పర్ లో జెనీలియా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు జెనీలియా. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో జెనీలియా వరుసగా ప్రోమోషన్లలో పాల్గొంటోంది. మీడియా సమావేశాలు, టీవీ షోల్లో ప్రత్యక్షమవుతూ, తన గత సినిమా అనుభవాలను గుర్తుచేసుకుంది. ఈ నేపథ్యంలోఒక యాంకర్ జెనీలియాని అడుగుతూ మీకు సౌత్ ఇండస్ట్రీలో మంచి సినిమాలు చెప్పుకోదగ్గ పాత్రలు అందలేదు కదా అని అడుగుతాడు. ఉత్తమ పాత్రలు దీనికి జెనీలియా స్పందిస్తూ యాంకర్ మాటాలను తప్పుబట్టింది. నాకు ఎప్పుడూ అలా జరుగలేదు. నా సౌత్ సినిమాలు చూసుకుంటే నాకు ఎప్పుడూ ఉత్తమ పాత్రలు వచ్చాయి. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ లో నేను చేసిన పని నాకు చాలా గుర్తింపును తెచ్చిపెట్టింది. సౌత్ నా కెరీర్ ఎదిగిన స్థలం ఇక్కడ నాకు లభించిన పాత్రలను నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అంటూ జెనీలియా చెప్పుకోచ్చింది. మొత్తానికి జెనీలియా సితారే జమీన్ పర్ చిత్రం ద్వారా మళ్లీ ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించనుందనడంలో సందేహమే లేదు. ఆమె అభిరుచి, అభినయం ఈ తరం ప్రేక్షకులకూ నచ్చుతుందా? అనేది చూడాలి.

# మట్టివాసన అత్తర్



తొలకరి జల్లుల సువాసనను పంచే అత్తర్ రకరకాల పెర్ఫ్యూమ్స్ వాడుతుంటాం కదా! తొలకరి జల్లులు పడినప్పుడు వచ్చే సువాసనను పోలిన అత్తర్ గురించి విన్నారా..! అలాంటి అత్తరును మనదేశంలోని పెర్ఫ్యూమ్స్ రాజధానిగా పిలిచే ఉత్తరప్రదేశ్ కన్నౌజ్ ప్రాంతం తయారు చేస్తుంది. నిజానికి ఈ మట్టివాసనను పెట్టికోర్ అంటారు. అయితే కన్నౌజ్ ప్రాంతంలో దీన్నే మిట్టి అత్తర్" పేరుతో ఈ పెర్ఫ్యూమ్స్ తయారు చేస్తున్నారు. పురాతన పద్ధతిలో అత్తర్ తయారీ దీన్ని పురాతన భారతీయ సాంప్రదాయ పద్ధతిలో చేస్తున్నారు. చెప్పాలంటే ఇది అత్యంత శ్రమ, సమయంతో కూడిన పద్ధతి. అందుకోసం వాళ్ళు ఎలాంటి కెమికల్స్ వంటి వాటిని ఉపయోగించరు. మరీ వర్షం కురిసినప్పుడు వచ్చే నేల వాసనను పోలిన అత్తరు తయారికీ ఏం ఉపయోగిస్తారంటే.. గంగానది ఒడ్డున ఉండే మట్టిని, గులాబీ రేకులు లేదా మల్లెపువ్వులతో ఈ అత్తరుని తయారు చేస్తారు. ఐదువేల ఏళ్ల సంప్రదాయం తయారీ విధానానికి ఉపయోగించే పాత్రలు సింధులోయ నాగరికత టైంలో ఉపయోగించినవి. ఈ అత్తరు తయారీ విధానం దాదాపు ఐదువేల ఏళ్ల నాటిది. కానీ ఇప్పటికీ అదే పద్ధతిలోనే అత్తరు తయారు చేయడం కన్నౌజ్ ప్రాంతవాసుల ప్రత్యేకత. అంతేగాదు తయారీ మొత్తం పర్యావరణ హితంగానే చేస్తారు. అత్తర్ ప్యాకింగ్ విధానంప్రాసెసింగ్ పద్ధతుల్లో కూడా కేవలం కట్టెల పొయ్యలతో మండిస్తారు. ఇక ప్యాకింగ్ వద్దకు వస్తే చిన్న లెదర్ బాటిల్ రూపంలో ఈ అత్తర్లను మార్కెట్లోకి తీసుకువస్తారు. ఆధునిక మార్పులు ప్రస్తుతం ఈ అత్తరు తయారీ పద్ధతిని సవరించి.. బొగ్గులు, కట్టెల పొయ్యలకు ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి మరింత అనుకూలమైన పద్ధతులు కోస్తూ అన్వేషిస్తున్నట్లు ఫ్రాగ్రాన్స్ అండ్ ఫ్లేవర్ డెవలప్మెంట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఫ్‌ఎసీ) వారు చెబుతున్నారు.

# భారత్‌కు సాయం చేస్తున్న ఈజిప్టు దేశం..!



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య వారం రోజులుగా జరుగుతున్న దాడుల నేపథ్యంలో, భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ఈ రెండు దేశాల్లో చిక్కుకున్న వేల మంది భారతీయులను అర్మేనియా ద్వారా ఇరాన్ నుండి, ఈజిప్ట్ సహకారంతో ఇజ్రాయెల్ నుండి సురక్షితంగా తీసుకువస్తున్నారు. ప్రజలను తరలించడానికి సహాయం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వారం రోజుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ఈ దేశాల మధ్య వివాదం ముదురుతుందే కానీ, తగ్గడం లేదు. ఆ దేశాల్లో ఉండే వారు ప్రమాదంలో ఉన్నారు. ఈ రెండు దేశాలలో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. దీంతో.. వారిని రక్షించేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ప్రభుత్వం అర్మేనియా దేశం ద్వారా ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువస్తోంది. అదే సమయంలో ముస్లిం దేశం ఈజిప్ట్ ఇజ్రాయెల్ నుండి భారతీయుల తిరిగి రావడానికి భారత్‌కు సహాయ హస్తం అందించింది. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడంలో భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించింది. భారతదేశంలోని ఈజిప్టు రాయబారి కమెల్ గలాల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడానికి తమ దేశం భారతదేశానికి సహాయం చేస్తుందని అన్నారు. దేశాల మధ్య స్నేహం బంధం ఇజ్రాయెల్‌ఈజిప్టు భూ సరిహద్దు భారతీయులను తిరిగి తీసుకురావడానికి ఒక ఎంపిక. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ఈజిప్టు ఇప్పుడు భారత్‌కు సాయం చేస్తుండటంతో మరోసారి ఈ రెండు దేశాల మధ్య స్నేహం బంధం బలపడింది. ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోవాలి అనుకునే భారతీయ పౌరులు భూ సరిహద్దును దాటే అవకాశాన్ని పొందవచ్చని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికను ఎంచుకునే భారతీయులు ఈజిప్ట్, జోర్డాన్‌లకు సమయాన్ని నిర్ధారించి వీసాలు పొందవలసి ఉంటుందని రాయబార కార్యాలయం తెలిపింది. 32,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. ద్వైపాక్షిక సహకారం బలోపేతం ప్రస్తుతం ఈజిప్ట్ భారతదేశంతో తన సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ గత నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై భారతదేశం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడింది. అయితే, భారత సైన్యం ఆపరేషన్ తర్వాత ఎంపీల ప్రతినిధి బృందం ఈజిప్టుకు చేరుకున్నప్పుడు, దాని స్వరం మారిపోయింది. ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని ఆ దేశం ప్రశంసించింది. ప్రతి రంగంలోనూ భారతదేశంతో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామని ఈజిప్టు స్పష్టంగా పేర్కొంది.

# టెస్ట్ టీమ్ కెప్టెన్‌గా గిల్ సక్సెస్ అవుతాడన్న కపిల్ దేవ్




టీమిండియా నూతన టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పై దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇంగ్లండ్‌తో త్వరలో జరగబోయే ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను గిల్ సారథ్యంలోని టీమిండియా విజయం దిశగా నడిపిస్తాడని కపిల్ దేవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత టెస్ట్ టీమ్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ సక్సెస్ అవుతాడని జోస్యం చెప్పాడు. ధోనీ, కోహ్లీ వల్ల కానిది శుభ్‌మన్ గిల్ సాధిస్తాడని, ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయాన్నందిస్తాడని తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకగా రవిచంద్రన్ అశ్విన్ మూడు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఒకేసారి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోవడంతో భారత జట్టు సంధి దశను ఎదుర్కొంటుంది. రోహిత్ శర్మ వారసుడిగా శుభ్‌మన్ గిల్‌కు బీసీసీఐ సారథ్య బాధ్యతలు అప్పగించింది. తొలి టెస్ట్ ఇంగ్లండ్ పర్యటనలోని ఐదు టెస్ట్‌ల సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ కెరీర్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది. ఈ క్రమంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్‌ను అనుభవం లేని ఆటగాడిగా చూడవద్దన్నాడు. శుభ్‌మన్ గిల్ ప్రతిభావంతమైన కుర్రాడు. ప్రస్తుతం అతను టీమిండియా కెప్టెన్. అతను ఖచ్చితంగా టైటిల్‌తో తిరిగొస్తాడు. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుత భారత జట్టును చూసి మేం గర్వపడుతున్నాం. అనుభవం కలిగిన వారికి బెస్టాఫ్ లక్. వారు పూర్తి సామర్థంతో ఆడి మళ్లీ విజయాల బాట పడుతారని నేను ఆశిస్తున్నా. శుభ్‌మన్ గిల్‌ను అనుభవం లేని ఆటగాడిగా చూడవద్దు. ఈ రోజు అనుభవం లేకపోవచ్చు. కానీ రేపు అనుభవం కలిగిన ఆటగాళ్లు మారుతారు. ఈ జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉంది. వారు ఏదైనా ప్రత్యేకంగా చేస్తారు. ఆటగాళ్లకు నేను చెప్పేది ఒక్కటే వెళ్లండి మీ ఆటను మీరు స్వేచ్ఛగా ఆడండి. బాగా ఆస్వాదించండి. భారత జట్టు కు నేను చెప్పేది ఇదే, అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా టీమిండియా చివరిసారిగా 2007లో ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో గెలిచిన టీమిండియా ఆ తర్వాత 2014, 2018, 2022 పర్యటనల్లో విజయాన్నందుకోలేకపోయింది. అజిత్ వాడేకర్ సారథ్యంలో 1971లో తొలిసారి ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా మళ్లీ కపిల్ దేవ్‌సారథ్యంలో 1986లో గెలుపొందింది. కోహ్లీ రిటైర్మెంట్ ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టెస్ట్ సిరీస్ గెలిచి 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలనే కసితో యంగ్ ఇండియా ఉంది. అశ్విన్, రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్‌తో సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్‌లకు అవకాశం దక్కింది. రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌ల రూపంలో సీనియర్ ఆటగాళ్లు జట్టుకు అందుబాటులో ఉన్నారు.





# సంక్షోభం లో సినిమా థియేటర్లు

సామాన్యుడికి వినోదాన్ని అందిస్తున్న సినిమా థియేటర్లు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 40 శాతానికి పైగా థియేటర్లు ఇప్పటికే మూతపడ్డాయి. ఒకప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒక వెలుగు వెలిగిన సినిమా థియేటర్లలో చాలా వరకు మూతపడ్డాయి. గతంలో సినిమా ఒక్కటే వినోదాన్ని అందించే సాధనంగా ఉండేది. ఇద్దరు స్నేహితులుగాని, కుటుంబసభ్యులుగాని సరదాగా ఎక్కడైనా వెళ్లాలంటే కేవలం సినిమాలే అందుబాటులో ఉండేవి. ఇప్పుడు వినోదాన్ని అనేక ఇతర మార్గాల ద్వారా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. రిసార్టులు, హోటళ్లు, పబ్లు వంటివి అందుబాటులో వచ్చిన తరువాత సినిమాలకు ద్వితీయ ప్రాధాన్యత ఇస్తున్నారు. పైగా ఓటిటీలు వచ్చిన తరువాత ఇళ్లలోనే సినిమాలను ఆస్వాదిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మల్టీప్లెక్స్ లు వచ్చిన తరువాత సింగిల్ స్క్రీన్ థియేటర్లకు వెళ్లడానికి ప్రేక్షకులు అంతగా ఆసక్తి చూపించడం లేదు. పైగా కరోనా వచ్చిన తరువాత సినిమా థియేటర్ల నిర్వహణ సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. సినిమా థియేటర్లను అద్దె ప్రాతిపదికపై నిర్వహించడం తమ వల్ల కాదని సినీ ఎగ్జిబిటర్లు ఇటీవల ఉద్యమం చేపట్టారు. వాస్తవానికి సింగిల్ థియేటర్లు అన్నీ మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు జోక్యం చేసుకుని తగిన పరిష్కారం చూపించేందుకు ముందుకు రావడంతో థియేటర్ల మూసివేత నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ముఖ్యంగా కొందరు నిర్మాతలు స్వయంగా థియేటర్ల నిర్వహణ బాధ్యతను చేపట్టడంతో మిగిలిన థియేటర్ల మనుగడ సమస్యగా మారింది. సినిమాల విడుదలను అద్దె ప్రాతిపదికన కాకుండా వాటాల (షేర్) రూపంలో ఇవ్వాలని థియేటర్ల యజమానులు కోరుతున్నారు. ఈ విధానం మల్టీప్లెక్స్ లలో ఇప్పటికే అమలవుతున్నందున సింగిల్ స్క్రీన్ థియేటర్లకు కూడా ఇదే విధానం వర్తింపజేయాలని ఎగ్జిబిటర్లు పట్టుబట్టారు. ఈ డిమాండ్కు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల నుండి సానుకూల స్పందన రాకపోవడంతో థియేటర్ల బంద్కు పిలుపునిచ్చారు. ఈ నిర్ణయం జూన్లో విడుదల కానున్న హరిహర వీరమల్లు, థగ్ లైఫ్, కన్నప్ప, కుబేర వంటి పెద్ద సినిమాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఎగ్జిబిటర్ల నిర్ణయంపై తీవ్రంగా స్పందించారు. థియేటర్ల బంద్ నిర్ణయం సరైంది కాదని, ముఖ్యంగా హరిహర వీరమల్లు వంటి ప్రతిష్టాత్మక చిత్రం విడుదల సమయంలో ఇలాంటి ఇబ్బందులు సృష్టించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాదం చినికిచినికి గాలివానగా మారుతుండడంతో హైదరాబాద్ తెలుగు ఫిలిం ఛాంబర్ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో సుదీర్ఘ చర్చలు జరిపింది. ఈ సమావేశంలో దిల్ రాజు, సునీల్ నారంగ్, సి. అశ్వనీదత్, అల్లు అరవింద్, ఏఎం రత్నం వంటి ప్రముఖ నిర్మాతలు పాల్గొన్నారు. ప్రముఖ హీరోల సినిమాల విడుదల సమయంలో థియేటర్ల బంద్ నిర్ణయం సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరించారు. గతంలోనూ ఇలాంటి బంట్లు, షూటింగ్ల నిలిపివేతలు జరిగినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని ఫిలిం ఛాంబర్ సభ్యులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు విశాఖపట్నంలో ఒక సమావేశం నిర్వహించి ఒక కమిటీని నియమించారు. ఇందులో సినీ ఎగ్జిబిటర్లతో పాటు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు సభ్యులుగా ఉన్నారు. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడను కాపాడాలన్న అంశంపై నిర్ణయాలు ఉండాలని నిర్ణయించారు. గత కొంత కాలంగా పెద్ద బడ్జెట్ సినిమాలు నిర్మిస్తున్నారు. సాధారణ కుటుంబ కథా చిత్రాలు చాలా వరకు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలకు కొంత గ్యారంటీ ఉండటం, ఆధునిక సాంకేతికను ఉపయోగిస్తున్నారు. దీనితో ప్రేక్షకులు ఓటీటీ కంటే థియేటర్లకు వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే వీరు మల్టీప్లెక్స్ లకు వెళ్లడానికి సిద్ధపడుతుండటం మరో సమస్యగా మారింది. మల్టీప్లెక్స్ లలో సౌండ్ ఎఫెక్ట్స్, సీటింగ్, ఏసీ వంటి సౌకర్యాలు సింగిల్ థియేటర్ల కంటే కొంత మెరుగ్గా ఉండటంతో ప్రేక్షకులు అక్కడికే వెళుతున్నారు. దీనివల్ల కూడా సింగిల్ థియేటర్ల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. ప్రస్తుతం సింగిల్ థియేటర్లకు సినిమాలు విడుదల చేసే సమయంలో అద్దె ప్రాతిపదికన ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. మల్టీప్లెక్స్ లకు అయితే షేర్ విధానం అమలు చేస్తున్నారు. అద్దె ప్రాతిపదికన ఇవ్వడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నట్లు సింగిల్ థియేటర్ల నిర్వాహకులు వాపోతున్నారు. మరోపక్క భారీ బడ్జెట్ చిత్రాలకు విడుదల చేసిన కొన్ని రోజుల వరకు టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. దీనివల్ల డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని, తమకు ఎటువంటి న్యాయం జరగడం లేదని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతో పాటు సినీ పరిశ్రమ తగిన చర్యలు తీసుకోకపోతే సింగిల్ థియేటర్ల మూతపడి అపార్టైంట్లుగానో, వాణిజ్య సముదాయాలుగానో, కల్యాణ మండపాలుగానో రూపాంతరం చెందే ప్రమాదం ఉంది.

# అభిషేక్ బచ్చన్ భావోద్వేగ పోస్టు వైరల్



బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. తాను కొంతకాలం పాటు అందరికీ దూరంగా ఉండాలని, ఈ జనసందోహం నుంచి విరామం తీసుకోవాలని అనుకుంటున్నట్లు ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. సాధారణంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండే అభిషేక్, నిన్న రాత్రి ఈ ఆసక్తికరమైన సందేశాన్ని పంచుకున్నారు. ఆత్మపరిశీలన కోసం తీసుకున్న నిర్ణయం నేను కొన్ని రోజులు అన్నింటికీ దూరంగా ఉండాలనుకుంటున్నాను. ఈ జన సమూహానికి దూరంగా ఉంటూ నన్ను నేను తెలుసుకోవాలనుకుంటున్నా. నాకెంతో ఇష్టమైన వారికోసం ఉన్నదంతా ఇచ్చేశాను. ఇప్పుడు నాకోసం సమయం కేటాయించుకోవాలనిపిస్తోంది. నన్ను నేను తెలుసుకోవడానికి సమయం కావాలి" అని అభిషేక్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీనికి తోడు, కొన్నిసార్లు నిన్ను నువ్వు తెలుసుకోవాలంటే.. అందరికీ దూరంగా ఉండాలి" అనే వ్యాఖ్యను కూడా జోడించారు. అభిమానుల నుంచి మిశ్రమ స్పందనలు అభిషేక్ చేసిన ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్‌గా మారడంతో, అభిమానులు రకరకాలుగా స్పందిస్తున్నారు. మీరు నటనకు కొంతకాలం విరామం ప్రకటిస్తున్నారా?" అని ఒక అభిమాని ప్రశ్నించగా, త్వరలోనే ఓ కొత్త అభిషేక్‌ను చూడబోతున్నాం," అంటూ మరో నెటిజన్ తన అభిప్రాయాన్ని కామెంట్ రూపంలో తెలిపారు. ఆయన నిర్ణయం వెనుక గల కారణాలపై పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. తాజా ప్రాజెక్టులు - వెండితెరపై అభిషేక్ సినిమాల విషయానికొస్తే, అభిషేక్ బచ్చన్ చివరిసారిగా హౌస్‌ఫుల్ 5 చిత్రంలో కనిపించారు. అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రితేశ్ దేశ్‌ముఖ్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సంజయ్ దత్, జాకీ ష్రాఫ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం అభిషేక్ రాజా శివాజీ అనే ప్రతిష్టాత్మక చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు రితేశ్ దేశ్‌ముఖ్ దర్శకత్వం వహిస్తుండగా, జెనీలియా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. తన వ్యక్తిగత ప్రయాణానికి తొలి అడుగు? అభిషేక్ చేసిన వ్యాఖ్యలతో అతను వ్యక్తిగతంగా మారుతున్న జీవన దశలో ఉన్నాడా? అన్న సందేహం. బాలీవుడ్ నటుడు అయినప్పటికీ, తండ్రి అమితాబ్ బచ్చన్ ప్రభావం నుంచి బయటపడే ప్రయత్నమా? ఇప్పుడు నాకోసం సమయం కావాలి.. నేను ఎవరో తెలుసుకోవాలని అభిషేక్ బచ్చన్, ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చేశారు.

# రూ.120 కోట్ల డీల్ వదులుకున్న హీరో : ఆమిర్ ఖాన్



బాలీవుడ్ మెగాస్టార్ ఆమిర్ ఖాన్ తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. తన నూతన చిత్రం సితారే జమీన్ పర్ విడుదలకు సిద్ధమవుతున్న వేళ, ఓటీటీ ద్వారా వచ్చిన భారీ ఆఫర్‌ను ఆయన తిరస్కరించాడట. ఈ విషయం ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్‌టాపిక్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో నుంచి రూ.120 కోట్ల డీల్ వచ్చింది. సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కులను కొనుగోలు చేసేందుకు వారు సిద్ధమయ్యారు. కానీ, ఆమిర్ ఖాన్ మాత్రం ఈ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. థియేటర్ల పరిరక్షణే లక్ష్యమా? ఈ నిర్ణయానికి కారణం ఆసక్తికరంగా ఉంది. ఓటీటీ వేదికల పెరుగుదలతో, ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గిపోతోందని ఆమిర్ ఖాన్ అభిప్రాయపడుతున్నారు. ప్రేక్షకులు థియేటర్లో సినిమా చూసే అనుభవం కోల్పోకుండా ఉండాలని ఆయన భావిస్తున్నారు. అందుకే, తాను నిర్మిస్తున్న సితారే జమీన్ పర్ చిత్రాన్ని మొదట థియేటర్లలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. ఆమిర్ ఖాన్ గతంలో చేసిన చిత్రం లాల్ సింగ్ చడ్డా ఆశించిన విజయాన్ని సాధించలేదు. కానీ ఈసారి మాత్రం ఆయన చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. సితారే జమీన్ పర్ అనే టైటిల్ చూస్తే, ఇది పూర్వపు ఎమోషనల్ క్లాసిక్ తారే జమీన్ పర్ కు కొనసాగింపుగా కనిపిస్తుంది. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న కొత్త సినిమా ఈ సినిమా ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వంలో రూపొందుతోంది. కథను దివ్య నిధి శర్మ అందించగా, నిర్మాణ బాధ్యతలను ఆమిర్ ఖానే స్వయంగా తీసుకున్నారు. ఇది ఒక స్పోర్ట్స్ డ్రామా కావడం విశేషం. భావోద్వేగాలు, విజయం కోసం పోరాటం కలగలిపిన కథతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చిత్రబృందం ఆశిస్తోంది. తన సినిమాల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు మంచి అనుభూతిని అందించాలన్నదే ఆమిర్ లక్ష్యం. థియేటర్లలో పూర్తి అనుభూతిని ఇవ్వాలన్న ఆలోచనతోనే ఓటీటీ డీల్‌ను వదులుకున్నారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు సితారే జమీన్ పర్ పై అంచనాలు మరింతగా పెరిగాయి.

# తొలి టెస్ట్ ఉచితంగా ఎలా చూడాలంటే?

భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్ ఇంగ్లండ్ ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. డబ్ల్యూటీసీ 2027 (వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్) కొత్త ఎడిషన్‌కి ఇది తొలి సిరీస్ కావడం విశేషం. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ లో టీమిండియా కొత్త శకాన్ని ప్రారంభించబోతుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. అయితే లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్ భారత కాలమానం ప్రకారం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఏ ఛానెల్‌లో మ్యాచ్‌లు వస్తాయి, ఫ్రీగా ఎలా చూడాలనే పూర్తి వివరాలను తెలుసుకుందాం. మ్యాచ్ వివరాలు ఇలా భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ హెడింగ్లీలోని లీడ్స్ మైదానం వేదికగా జరగనుంది. శుక్రవారం(జూన్ 20) ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు జరగనుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా ఈ మ్యాచ్ ఆడనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 202527లో భాగంగా టీమిండియా ఆడే తొలి సిరీస్ ఇదే. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. అరగంట ముందుగానే టాస్ వేయనున్నారు. ఈ మ్యాచ్‌లను ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్ జియో హాట్‌స్టార్ , సోనీ లివ్ తో పాటు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్స్‌లో చూడవచ్చు. డీడీ స్పోర్ట్స్ లో ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా ఈ మ్యాచ్‌లను వీక్షించవచ్చు. సాధారణంగా విదేశీ గడ్డపై జరిగే మ్యాచ్‌లను డీడీ స్పోర్ట్స్‌లో ప్రసారం చేయరు. కానీ ఈ సిరీస్‌ను ఫ్రీగా ప్రసారం చేయనున్నారు.